303094

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీ * ఫోన్ నం. 5347-గ్రామ్స్ TEXMOTOR
నకిలీలనుండి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (ఎం) కోయంబత్తూరు. పార్కు రోడ్డు, విజయవాడ-1.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 20

కవిరాజ్ యన్.యన్.సేన్ & కంపెనీ కలకత్తా వారి చేతయారుచేయబడినది
అమృతవల్లి కషాయము
కవిరాజ్ యన్.యన్.సేన్ & కంపెనీ కలకత్తా
ఆర్కి ట్రేడ్ ఏజన్సీస్ పి.బి. 30116 · బొంబాయి-1

విజయవాడ. శనివారం 20—4—1968 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 12 పైసలు

రాష్ట్రాలలోని కేంద్రసంస్థల పారిశ్రామిక సంబంధాలపై కేంద్రానికే అధికారం

కార్మికమంత్రులకు హోతీ సూచన

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనచట్టాన్ని అమలు చేయాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

వివిధ రాష్ట్రాలలోగల కేంద్ర ప్రభుత్వ సంస్థలలో పారిశ్రామిక సంబంధాలపై అధికారాన్ని కేంద్రానికి బదిలీచేసే విషయాన్ని గురించి తీవ్రంగా పరిశీలించవలసిందని కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ జె. ఎల్. హోతీ నేడిక్కడ రాష్ట్ర కార్మిక మంత్రులను కోరారు.

శ్రీ హోతీ రాష్ట్ర కార్మికమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, 1947 పారిశ్రామిక వివాదాల చట్టాన్ని సవరించడంద్వారా యీ బదిలీకి ఏర్పాటు చేయవచ్చునని సూచించారు.

ప్రస్తుతం యీ చట్టం క్రింద కేంద్ర—రాష్ట్రాల అధికారాలు కారణంగా, రాష్ట్రాలలోని కేంద్రప్రభుత్వ సంస్థలలో పారిశ్రామిక సంబంధాల విషయంలో వ్యవహరించడం చాలా కష్టంగా ఉన్నదని శ్రీ హోతీ చెప్పారు.

రాష్ట్రాలలోని కేంద్ర సంస్థలపై కార్మిక సంబంధాలపై అధికారాన్ని కేంద్రానికి బదిలీ చేయాలని కొన్ని కార్మిక సంస్థలు కోరుతున్నాయనీ, భారీపరిశ్రమలకు సంబంధించి పరిపాలనా సంస్కరణల సంఘం యిదే విధమైన సిఫార్సులు చేసిందనీ శ్రీ హోతీ అన్నారు.

భారతీయ కార్మిక సమావేశం జరగడం దృష్ట్యా, పరిస్థితులను కేంద్ర కార్మిక మంత్రి సమీక్ష చేస్తూ అధ్యక్షవహిస్తూ ఘెరావో లు జులుపోయాయన్నారు. సాధారణ ఆర్థికపరిస్థితి మెరుగుకావడం కార్మికరంగంలో ఉద్రేకాలతగ్గింపునకు దోహదియగలదని ఆశిస్తున్నామన్నారు.

కాని, యజమానులు కార్మికుల సమస్యలను అర్థంచేసికొని, అభ్యుదయదృక్పథాన్ని అవలంభించినప్పుడు, కార్మికులు సహనంతో సహకరించినప్పుడు మాత్రమే కార్మికుల—యజమానుల సంబంధాలలో చెప్పుకోతగ్గ అభివృద్ధి సాధ్యమని శ్రీ హోతీ స్పష్టం చేశారు.

అసలు వేతనాలు దెబ్బతినకుండా కొంత రక్షణ యిచ్చేందుకు వీలుగా కరువుభత్యాన్ని సర్దుబాటు చేయాలన్న కార్మికుల వాదనను సూత్రప్రాయంగా ఎవరూ వ్యతిరేకించలేదన్నారు. అయితే ధరల పెరుగుదల ప్రభావం లేకుండా కరువుభత్యాన్ని ఎంతవరకు సర్దుబాటు చేయాలన్న విషయాన్ని నిర్ణయించుకోవలసి ఉన్నదన్నారు. తక్కువ వేతనాల స్థాయిలో యీ ప్రభావాన్ని పూర్తిగా తగ్గించడానికి మనం సిద్ధంగా ఉండాలన్నారు.

పైస్థాయిల విషయంలో జాగ్రత్తగా ఆలోచించాలంటూ, ద్రవ్యోల్బణ ఒత్తిడులు అధికంకాకుండాఉండేటట్లు చూడాలనీ పరిశ్రమల వెల్లాచేస్తేమతు, మరింతగా పెట్టుబడి పెట్టవలసినఅవసరం, ఉత్పత్తిని అధికంచేయవలసి ఉండటం మున్నగు విషయాలను నిర్లక్ష్యం చేయరాదని అన్నారు.

వినిమయ వస్తువులధరల సూచికతో కరువు భత్యాన్ని కలపడానికి ముందు, వినిమయవస్తువుల ధరలకు యీ సూచిక ప్రతిబింబంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఈ వినిమయవస్తువులలో 1960జాబితా కూడా పాతదే కాగలదు కాబట్టి కొత్త జాబితాను ప్రకటించవలసి ఉన్నదన్నారు. ఈ విషయంలో కొత్తగా సర్వే జరపాలన్నారు.

వ్యవసాయ కార్మికులు

వ్యవసాయ కార్మికుల ఆర్థికాభివృద్ధికి కనీస వేతనాల చట్టాన్ని అమలుచేయడానికి అవసరమైన చర్యలను తీసుకోవలసినదిగా రాష్ట్ర కార్మిక మంత్రులను శ్రీ హోతీ కోరారు.

దేశంలోని కార్మికులలో 70 శాతం వ్యవసాయ కార్మికులేనని, వీరి పరిస్థితి యిప్పటికీ దారుణంగా ఉండడం విచారకరమని ఆయన అన్నారు. ఈ విషయంలో మనం కనీసం చేయగలిగింది ఏమంటే, యిదివరకే ఆమోదించిన సిఫార్సులను అమలుచేయడమన్నారు.

—ంః—

ఆంధ్ర అసెంబ్లీ భాషా తీర్మానం

కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: అధికారభాషల (సవరణ) చట్టంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన తీర్మానం కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ్‌శుక్లా ఈ వేళ లోక్‌సభలో తెలియజేశారు.

ఈ చట్టం విషయంలో కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు అందలేదనే కూడా శ్రీ శుక్లా, శ్రీ కె. సూర్యనారాయణకు లిఖితపూర్వకంగా ప్రత్యుత్తరమిచ్చారు.

(ఇంగ్లీషు కొనసాగింపు విషయమై నెహ్రూ ఇచ్చిన హామీలను చట్టరీత్యా గుర్తించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఫిబ్రవరి 15వ తేదీన ఒక తీర్మానాన్ని వ్యక్తపరచింది. అయితే భాషా సమస్యపై పార్లమెంటు ఆమోదించిన అధికార తీర్మానం హిందీ భాషేతర రాష్ట్రాల ప్రజలకు "తీవ్రమైనబ్రందులు సృష్టించిందని అది అభిప్రాయపడింది. భాషాసమస్యపై అనుసరిస్తున్న విధానాన్ని ఎలా సవరించాలని తాను భావిస్తున్నదీకూడా ఆంధ్రప్రదేశ్ శాసన సభ తన తీర్మానంలో సూచించింది.)

నేర దర్యాప్తులో కుక్కల ప్రయోగం

విజయవాడలో ప్రదర్శన

విజయవాడ, ఏప్రిల్ 19: నేరదర్యాప్తుకు పోలీసు కుక్కలు ఎలా ఉపయోగపడతాయో యిక్కడ జరుగుతున్న నేరనిరోధక వారోత్సవ సభలో యీ ఉదయం యిక్కడ పోలీసు కంట్రోలు రూములో ప్రదర్శింపబడింది.

ఈ ప్రదర్శనార్థం హైదరాబాద్‌నుండి హెలన్ (4½ సంవత్సరాల వయస్సు), వినోదా 2½ సంవత్సరాల వయస్సు కుక్కలు ప్రత్యేకంగా తెప్పించబడ్డాయి. విజయవాడ పట్టణ పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ నరసింహమూర్తి స్వాగతం పలికి, నేరం దర్యాప్తుకు కొన్ని ఆధారాలు మాత్రం యీ కుక్కలుఅందించగలవు అని, ఆ ఆధారాలపట్టి నేరం దర్యాప్తు సాగించటానికి ఒక మార్గం చిక్కగలదన్నారు. అయితే యీ ఆధారాలు నూటికి నూరు పాళ్ళు నిజంకావని 50 శాతం వరకే ఉపకరించగలవు అన్నారు.

ఈ రోజు జరిగిన ప్రదర్శనలో 5 అంశాలలో పోలీసు కుక్కల నేర్పరితనం పరీక్షింపబడింది అందులో మూడింటిలో యీ కుక్కలు కృత కృత్యులైనాయి. రెండిటి ఫలితాలు అంతసంతృప్తి కరంగాలేవు.

దొంగిలింపబడిన జేబు రుమాలును వెతికి పట్టుకురావడం, దొంగను పట్టించటం, ఒక వస్తువును పెట్టి దానికి కాపలా కాయమని నియమించటం యితరులు వచ్చి ఆ వస్తువును తీసుకుని పోవాలని ప్రయత్నిస్తే "భౌట్" మని అరచి, ఆ వ్యక్తి పరుగెత్తి పోతుంటే పరుగెత్తి వెంబడించటం ఆశ్చర్యకరంగానే వున్నాయి.

రష్యా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాల మెరుగుదల

కొసిగిన్‌తో చర్చలు తోడ్పడిన వి

అయూబ్ భావం: పాక్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

సోవియెట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్‌తో తాను జరిపిన చర్చల ఫలితంగా రష్యాపాకిస్తాన్ సంబంధాలు మరింత మెరుగైన వని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అభిప్రాయపడినారని పాక్ రేడియో వెల్లడించింది.

రెండుదేశాలమధ్య స్నేహసంబంధాలు అభివృద్ధికావడానికి శక్తివంచనలేకుండా కృషిచేయగలనని సోవియెట్‌ప్రధాని చెప్పినట్లు అధికార ప్రతినిధి చేసిన ప్రకటనను పాక్‌రేడియో ఉదహరించింది.

మంచి పొరుగుదేశాలుగా సంబంధాలు నెలకొల్పుకొనాలన్న వాంచను సోవియెట్‌ప్రధాని, పాక్‌అధ్యక్షుడు అభివ్యక్తం చేశారని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

రాజకీయ రంగంలో అంతర్జాతీయంగావున్న ఉద్రిక్తతను తగ్గించాలని ఇద్దరు నాయకులు ఏకీభవించారని కూడా ఈ ప్రతినిధి తెలిపారు.

వీరి చర్చల రేపు కూడా జరుగుతవి. శ్రీ కొసిగిన్ కరాచీనుంచి తిరిగి వెళ్లేముందు సంయుక్త ప్రకటన వెలువడగలదని భావిస్తున్నారు.

కొసిగిన్ ప్రకటన

సోవియెట్ ప్రధాని శ్రీ కొసిగిన్ రావల్పిండి లోని టెలివిజన్ స్టేషన్‌లో పాకిస్తానీ పత్రికలవారి సమావేశంలో మాట్లాడుతూ, తాను, అయూబ్‌ఖాన్‌తో రాజకీయ సంబంధాలు, ఆర్థిక, వాణిజ్య సంబంధాలు గురించి చర్చలు జరిపామని చెప్పారు.

తమ చర్చలు ఏ ఇతరదేశానికి వ్యతిరేకంగా జరిపినవి కావని, శాంతి సాధన లక్ష్యంతోనే జరిపినట్టివని ఆయన స్పష్టంచేశారు.

పాకిస్తాన్‌లో లోహపరిశ్రమ, అణుశక్తి కేంద్రం,మత్స్య పరిశ్రమాభివృద్ధి వంటిరంగాలలో ఆర్థికాభివృద్ధి సమస్యలపై ప్రధానంగా చర్చించామన్నారు.

తాము అన్ని విషయాలలోను ఏకాభిప్రాయానికి రాలేక పోవచ్చునని, కాని శాంతిసాధన అన్వేషణలో రెండుదేశాల వైఖరులను పరస్పరం తెలుసుకోడానికి తమచర్చలు తోడ్పడినవని ఆయన అన్నారు. రెండుదేశాలమధ్య ఆర్థికసంబంధాలు దీర్ఘకాలిక ప్రాతిపదిక కలవని వాణిజ్య ఏర్పాట్లుకూడా లోతైనవేళ్ళు కలిగినవని కొసిగిన్ పేర్కొన్నారు.

పశ్చిమాసియాను ప్రస్తావించి ఆక్రమిత ప్రాంతాలను ఖాలీచేయాలని, ఆయుధ శక్తిపై ఆధారపడవచ్చునని భావించడం కేవలం భ్రమ అని హెచ్చరించారు.

ఉత్తర వియత్నాం వోడిపోయిన దేశం కాదని, అందుచేత శాంతి సంభాషణలు ప్రారంభించే బాధ్యత దానికి లేదని కొసిగిన్ ఉద్ఘాటించారు.

కొత్తపేట భూమికి ముంపు నివారణ

మురుగుకాల్వల త్రవ్వకానికి 3 లక్షలు మంజూరు; జూన్ ఆఖరులోగా పని పూర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 19: కొత్తేరు సరస్సు క్రింద ఇప్పుడు ముంపువల్ల బాధపడుతున్న 60 వేల ఎకరాలకు ఆ ముంపు బాధ తప్పించడానికి వెంటనే మురుగు కాల్వలు త్రవ్వడానికి మూడు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. తక్షణం ప్రత్యేక సిబ్బందిని నియమించి జూన్ ఆఖరులోగానే ఈ పని పూర్తి చేస్తారు.

నీటిపారుదల శాఖమంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి నిన్న ఈ విషయమై ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డితో సమాలోచనలు జరిపి ఈ పథకానికి ముఖ్యమంత్రి ఆమోదం పొందారు. రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి ఈ ప్రాంతాలలో మొన్ననే పర్యటించివచ్చారు.

ఇప్పుడున్న మురుగు కాల్వలు వంపులు తీసి లోతుచేసి 15 మైళ్ల దూరం ఉప్పుటేరులోకి పోయేటట్లు చేస్తారు. ఆ మురుగు పోయేట్లయితే జనవరిలోనే రెండవ పంటకు నన్నారులు చేసుకునే వీలుంటుంది.

ఈ పని వెంటనే ప్రారంభం కాగలదని శ్రీ సిద్ధారెడ్డి ఖ్వాళ 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి తెలియజేశారు.

కోలికలు తొలిన పడుచు కాండలవానికి ముడుపులు దెత్తించడానికై ఎన్నరేల్లాగమైనా చేస్తారు. కాని ఏస్త్రీ ఎటువంటి పరిస్థితులలోను చేయని-చేయలేని త్యాగంనేనుచేయాల్సి వచ్చింది. నాప్రవర్తనను సాటి ఆడవారు చూచి మనస్తారని తలుస్తున్నాను. అందుకు 'ముద్దుపాప' సాక్ష్యం.
శ్రీరాజీ ప్రొడక్షన్స్ సమర్పించు
ముద్దుపాప
ఈనాడే చూడండి!



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి 15 వ తేదీన విశాఖలో 'విశ్వభక్తి' నౌక జలప్రవేశోత్సవం జరిపారు

వ్యవసాయోత్పత్తికి రు. 2 కోట్లు పరపతి

రాష్ట్రకేంద్రభూమి తనఖాబ్యాంకు నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్ 19:

రాష్ట్రంలోని దుర్భిక్షపీడిత ప్రాంతాలకు చెందిన రైతులకు వ్యవసాయ పరపతిగా రెండుకోట్ల రూపాయలు యివ్వాలని రాష్ట్ర సహకార కేంద్ర భూమి తనఖాబ్యాంకు నిశ్చయించింది.

రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ ఈ విషయం పత్రికలవారికి వెల్లడిస్తూ రాష్ట్రం పెద్దగా దుర్భిక్ష పరిస్థితులకు గురి అయినప్పటికీ, ప్రజలకు సహాయం చేయడంకోసం ప్రభుత్వం చురుకుగా చర్యలు గైకొన్నదని తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం యింతవరకు సహాయ కార్యక్రమాల కోసం అయిదు కోట్ల రూపాయలు విడుదల చేసిందని శ్రీ రాజు చెప్పారు. మరొక 1.58 కోట్ల రూపాయలు శిస్తు రెమిషన్‌గా మంజూరు అయిందన్నారు. దుర్భిక్ష పీడిత ప్రాంతాలలో అరవై లక్షల రూపాయల మేరకుబుణాలు, సబ్సిడీలు కూడా ప్రభుత్వం వాయిదా వేసింది.

ప్రభుత్వం మంజూరు చేసిన 5 కోట్ల రూపాయలలోను సుమారు 3 కోట్ల రూపాయలసహాయ కార్యక్రమాల కోసం,కోటిరూపాయల విత్తనాలు, ఎరువుల కొనుగోలుకై అంతర తక్కావీ బుణాలుగా యివ్వడం కోసం కేటాయించబడినవి. అత్యవసర పరిస్థితి యేర్పడినప్పుడు మంటినీటి పథకాలు చేపట్టడానికి 20 లక్షల రూపాయలు రెవిన్యూ బోర్డు అధినంలో ఉంచబడినవి.

రాష్ట్రంలోని 11 జిల్లాలకు చెందిన సుమారు 5228 గ్రామాలు దుర్భిక్షానికి గురి అయినవని రెవిన్యూమంత్రి చెప్పారు. ఈ గ్రామాలలో 130 కోట్ల రూపాయల సంట నష్టమైంది.

ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ డి. సాదనాయకుత్సవ ఒక కేంద్ర అధ్యయన బృందం యిటీవల విశాఖ, శ్రీకాకుళం, గుంటూరు, నల్గొండ జిల్లాలలో పర్యటించిందని ఈ బృందం త్వరలో కేంద్ర ప్రభుత్వానికి తన నివేదిక సమర్పించగలదని ఆశించబడుతున్నదని శ్రీ వి. బి. రాజు చెప్పారు.

దుర్భిక్ష పీడిత ప్రాంతాల ప్రజలకు సహాయక చర్యలకోసం చెప్పుకోదగ్గ మొత్తం కేంద్రం నుంచి సహాయంగా లభించగలదని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని శ్రీ రాజు పేర్కొన్నారు.

—ంః—

గతమార్చిలో ప్రధాని కలకత్తా పర్యటన

రాజకీయోద్దేశం లేదని

లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 : కలకత్తాలో ఇటీవల మత కలహాలు జరిగినప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కలకత్తా వెళ్లడం రాజకీయోద్దేశాలతో కూడినదన్న ఆరోపణపూర్తిగా నిరాధారమైనదని నేడు లోక్‌సభలో దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఉద్ఘాటించారు.

గత మార్చి 17వ తేదీన శ్రీమతి గాంధి కలకత్తా వెళ్లిన విషయమై సభ్యుల నుంచి వచ్చిన ప్రశ్నల విషయానికి శ్రీ చవాన్ సమాధానమిస్తూ అక్కడి పరిస్థితిని చక్కబరచినందుకు ప్రధానమంత్రిని అభినందించడానికి బదులు ఆమె పర్యటనను విమర్శించ బూనడం అనుచితమని అన్నారు.

శ్రీమతి గాంధి ఆ రోజున అనుకోకుండా కలకత్తా వెళ్లడానికి కారణమేమిటని శ్రీ రాజిరే ప్రశ్నించారు.

ప్రధాని కలకత్తా పర్యటన ఎవరికీతోడ్పడక పోగా ఢిల్లీలో చాలా మంది నాయకులు హర్షించ లేదని ఒక కలకత్తా పత్రిక చేసిన వ్యాఖ్యానను ఆయన ఉదహరించారు. ఈ పత్రిక వ్యాఖ్యానంలో నిజమేదైనా కలదా అని ప్రశ్నించారు.

ప్రధానమంత్రి కలకత్తా వెళ్లే కార్యక్రమం కలదన్న విషయం దేశీయాంగమంత్రికి తెలియని మాట నిజమేనా అని కూడా శ్రీ రే ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలన్నీ అర్థరహితంగా ఉన్నవని చవాన్ సమాధానమిచ్చారు.

'కలకత్తాలో జరిగిన సంఘటనల పట్ల ప్రధానమంత్రి సహజంగా ఆందోళన చెందారని, తన పర్యటనపై ఆమె స్వయంగా ప్రకటన చేశారని చవాన్ చెప్పారు.

తాను ఆ సమయంలో ఢిల్లీలో లేనని, అందుచేత ఢిల్లీలో ఉన్న ప్రధాని కలకత్తా వెళ్లారని ఆయన అన్నారు.

ప్రధాని పర్యటన కలకత్తాలో ఆ నాటి పరిస్థితి చక్కబడేందుకు పూర్తిగా తోడ్పడిందని శ్రీ కె. కె. చటర్జీ చెప్పిన మాటలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానన్నారు.

మత కలహాలు ఉధృతంగా జరిగిన అలహాబాద్, మీరట్‌లను కూడా ప్రధానమంత్రి అప్పుడే సందర్శించి ఉంటే, తాను ఆమె కలకత్తా పర్యటనను అభినందించే వాడినని శ్రీ బలరాజ్ మధోక్ (జనసంఘం) అన్నారు.

అలహాబాదు, మీరట్‌లలో జరిగిన సంఘటనలపై న్యాయ విచారణ జరపాలని ప్రభుత్వం ఉత్తర్వులు పంపినదా అని ఆయన అడిగారు.

న్యాయ విచారణ ప్రతిపాదనను చవాన్ తిరస్కరించారు. అలహాబాద్ సంఘటనలపై ఒక సీనియర్ అధికారి విచారణ జరుపుతున్నారని, కలకత్తా సంఘటనలపై దర్యాప్తు జరిపే

(మిగతా 3 వ పేజీలో)

ఉత్తరవియత్నాంతో చర్చలకు 15 కొత్త ప్రదేశాలు ప్రతిపాదన

అమెరికా విదేశాంగమంత్రి రస్క్ వెల్లడి : చర్చలు త్వరగా జరగాలని సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 19:

ఉత్తర వియత్నాంతో ప్రాథమిక చర్చలు జరిపేందుకు కొత్తగా 15 ప్రదేశాలను అమెరికా సూచించిందని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ వెల్లడించారు.

అమెరికా ప్రతిపాదనను ఉత్తర వియత్నాం శ్రద్ధగా బాధ్యతాయుతంగా పరిశీలించవలసిన సమయం వచ్చిందని ఆయన హెచ్చరించారు.

కొత్తగా తాము సూచించిన ప్రదేశాలు ఆసియాలో—సింహళం, జపాన్, అఫ్ఘనిస్థాన్, పాకిస్తాన్, నేపాల్, సులేమియాలలో ఉన్నవని శ్రీ రస్క్ చెప్పారు.

సమాలోచనలు మొదట యూరప్‌లో జరిపితే బాగుంటుందన్న సూచనలు రావడం వల్ల, ఇటలీ, బెల్జియం, ఫిన్లండ్, అల్జీరియాలు కూడా ఈ జాబితాలో ఉన్నవని ఆయన వివరించారు.

ఫ్రాన్స్ మాత్రం ఈ కొత్త జాబితాలో లేదు. హనోయ్ జనాబు కోపం ప్రసంగం అంతా నిరీక్షిస్తోందని, అటువంటి అనుకూలత ఉత్తర వియత్నాం నుంచి ఆశించే పక్కు అమెరికన్నకు ఉన్నదని రస్క్ స్పష్టం చేశారు.

అమెరికా మొదట సూచించిన పేర్లలో భారత్, బర్మా, ఇండోనేసియా, లావోస్, స్విట్జర్లాండ్‌లు ఉన్నాయి.

"మా మటుకు మేము— ఇదివరలాగానే సర్వాయుధములు చెప్పినట్టుగా ఏలాంటి ఆలస్యం లేకుండా వియత్నాం యుద్ధాన్ని తుదముట్టించేందుకు చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ప్రాథమిక నిష్ఠం లేకుండా నివారించాలని, మావద్దకు వస్తున్నారు పాటు బడలని. లేపాని ప్రచారం సాగించాలని కాదు."

అల్లాబాదులో కర్ఫ్యూ పొడిగింపు

అలహాబాద్, ఏప్రిల్ 19: ఈ నగరంలో విధింపబడిన కర్ఫ్యూను మరో 13 గంటల పాటు అనగా, నేటి సాయంత్రం 6 గంటల నుంచి రేపు ఉదయం 7 గంటల వరకు పొడిగించారు.

గెలవండి!
పాపకోసం
బహుమతులు
మొదటి బహుమతి రూ.1116/-
రెండవ బహుమతి రూ. 750/-
మూడవ బహుమతి రూ. 500/-
ఇవిగాక ఇంకా ఐదు ప్రత్యేక బహుమతులు-బక్కిక్కటి రూ 116/-
"పాపకోసం" చిత్రంగురించి మీఅభిప్రాయాన్ని (రెండుపేజీలు మించకుండ) వ్రాసి ఆచిత్రానికి సంబంధించిన కొన్ని అంశాలలో (క్రింద చెప్పబడినవి) ఏవి ప్రథమస్థానం పొందుతాయో వరుసవారీగా వ్రాసి పంపండి.
* అపూర్వమైన కథ!
* అద్భుతమైన-మధురమైన సంభాషణలు!
* అమోఘమైన దర్శకత్వం!
* ఆహ్లాదకరమైన సంగీతం!
* ప్రారంభంనుంచి చివరివరకు నెర్పైన కూర్పు!
* కనులకు విందైన ఛాయాగ్రహణం
* హృదయాన్ని కదిలించేపాటలు!
* ఒకరిని మించి మరొకరి పాత్రోచిత నటన!
* అందర్నీ ఏకగ్రీవంగా ఆకర్షించిన పాలబుగ్గలపాప!
* ఒళ్లు గగుర్పొడిచే కొట్లాటలు, గొల్కొండలో పతాకసన్నివేశ చిత్రీకరణ!
* మనుషులకలించే నృత్యాలు!
పోటీలో పాల్గొనడానికి నిబంధనలు:
1. పోటీలో పాల్గొనడానికి ఎట్టి ప్రవేశరుసుము లేదు.
2. ప్రతి ఎంట్రీ తోపాటు మీరు "పాపకోసం" చిత్రం చూచిన థియేటరు టిక్కెట్టు అర్ధభాగం చతురచి మీపేరు, చిరునామా వ్రాసిపంపాలి. అలా చతురచని ఎంట్రీలు పోటీకి అనర్హంగాగలవు.
3. మీ ఎంట్రీలను కవర్లలో పెట్టి-"పాపకోసం-బహుమతులు" విజయా ఒసురేష్ కంబైన్స్, 2&3 అర్కాట్ రోడ్డు, మద్రాసు-26 అని వ్రాసిపంపాలి.
4. ఎంట్రీలు చేరవలసిన ఆఖరు తేది. 15-6-1968.
5. ప్రత్యేకంగా నియమింపబడ్డ న్యాయనిర్ణేతల సంఘం ఫలితాలను నిర్ణయిస్తుంది. వారినిర్ణయమే తుది నిర్ణయం.

నేర నిరోధకవారోత్సవ సందర్భంగా విజయవాడ పోలీస్ కంట్రోల్ ఆఫీసువద్ద ఏర్పాటుచేసిన పోలీసు కుక్కల ప్రదర్శనంలో హైదరాబాద్‌నుంచి తెప్పించిన వినోద్ హెలన్ కుక్కలలో ఒకటైన వినోద్ వానన పసిగట్టి ఎవరి జేబు రుమాలను వారికి అందిస్తూ తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం

లెంగి గ్రామపంచాయితీ

రెండురు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా లెంగి గ్రామ పంచాయితీ 1968—69 సంవత్సరమునకు స్టేషనరీ సామానులు, లైటింగు సామానులు, సైటు సాయిల్ దబ్బాలు, ఒక నెత్తి బండి సప్లయి చేయుటకుగాను సరిగ్గు ఈ దిగువ మదుపారించిన సరుకు చేయుటకుగాను సీలు వేసిన కవరులు ది 26—4—1968మధ్యాహ్నము 2 గంటల వరకు సిక్యూరిటీ ఆఫీసరు వారిచేగాని, వారి అనుమతి పొందిన సరి యొకరిచేగాని స్వీకరింపబడును. అదే రోజు 2.30 గంటలకు రెండర్దారుల సమక్షములో తెరువబడును. మిగిలిన నిబంధనలు ఆఫీసు పనిచేయు వేళలలో అడిగి పొందవచ్చును.

వివరము:—

1. రాజుల రామాలయం వీధి రిపేర్లుచేయుట ఎస్టిమేటు నిలువ:—రూ. 2100/— డిపాజిట్టు:—రూ. 105/—
2. అచ్చుకట్లవారిరోడ్డు మెంటలింగుచేయుట ఎస్టిమేటు:—రూ. 4100/— డిపాజిట్టు:— రు. 205/—
3. గమళ్లపాడు పుంతరోడ్డు 0/3నుండి 0/6 వరకు క్వారీ రబ్బిషుతో రిపేర్లు చేయుట. ఎస్టిమేటు విలువ:—రూ. 4000/— డిపాజిట్టు:—రూ. 200/—
4. రంగిపెట్టి వారివీధి, మహమ్మదీయుల వీధి క్వారీ రబ్బిషుతో రిపేర్లు చేయుట ఎస్టిమేటు విలువ:—రూ. 3000/— డిపాజిట్టు:—రూ. 150/—
5. కలగొట్ల వారివీధి, పటేలువీధి, మద్దుల వారివీధి, మెటలుతో రిపేర్లు చేయుట. ఎస్టిమేటు విలువ:—రూ. 4200/— డిపాజిట్టు:—రూ. 220/—
6. స్టేషనరీ సామానులు సప్లయి చేయుట. డిపాజిట్టు:—రూ. 25/—
7. లైటింగు సామానులు సప్లయి చేయుట. డిపాజిట్టు:—రూ. 25/—
8. సైటు సాయిల్ దబ్బాలు సప్లయిచేయుట డిపాజిట్టు:— రూ. 25/—
9. నెత్తి బండి సప్లయి చేయుట. డిపాజిటు :—రూ. 25/—

లెంగి, 17—4—68. } వి. ధర్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వెల్లూరు జిల్లా పరిషత్

రెండరు నోటీసు

1968—69వ సంవత్సరము నెల్లూరు జిల్లా పరిషత్ సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోర్సు కావలసిన 1. ఆయుర్వేద మందులు దినుసులు 2. కంటోన్‌జంటు వస్త్రములు వగైరా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 1968వ సంవత్సరం. మే నెల 2వ తేది పొద్దుకంటాలు 4 గంటలవరకు నెల్లూరు జిల్లా పరిషత్ ఆఫీసులో తీసుకోబడును. టెండరు ఫారములను వివరములతో సహా (వి 1 కూ 5/—లు చొప్పున చెల్లించి దరఖాస్తు పెట్టి, నెల్లూరుజిల్లా పరిషత్ ఆఫీసునుండి, ఆఫీసువిచేయు రోజులలో పొందవచ్చును. టెండర్లు సీల్డుకవర్లపై "కంటు దినుసులకు టెండరు" లేక "కంటోన్‌జంటు వస్త్రములకు టెండరు"అని వేరు, నెల్లూరు జిల్లా పరిషత్ పెక్రటరీకు, తిక్కిన తేదీలోపల పంపవలెను.

పరిషత్ సీల్డు టెండర్లు పెక్రటరీ వారిచే తెరిచి వారి అనుమతి పొందబడిన వారివే గా 2—5—68 తేది పొద్దుకంటాలు 4—30 గంటలకు తెరువబడును. దరఖాస్తు ఫారము పెట్టి తిరిగి వాపసు ఇవ్వబడదు.

(సం.) పి. కృష్ణారావు, పెక్రటరీ జిల్లా పరిషత్, నెల్లూరు.

వీలునామా ప్రకటన

గుంటూరుజిల్లా మోపర్రు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా మోదుకూరు గ్రామ కాపరస్తులు మున్నంగి సుబ్బారెడ్డిగారి భార్య లక్షుమతిమ్మ తన తాలూకు మోదుకూరుగ్రామములో శిరీ మాగాణిభూమి, మెరక స్థలము లున్నూ తన జీవితానంతరము ఆమెతోబుట్టువు మనుమరాలైన భవనం అంకమ్మారెడ్డిగారిభార్య దమయంతమ్మకున్నూ, ఆమె తోబుట్టువు మనుమరియిన తెనాలి తాలూకా చిన్నపరిమి గ్రామ కాపరస్తులు కల్లం సుబ్బారెడ్డి గారి కుమార్లు (1) కల్లం వెంకటరెడ్డి (2)యీ సుబ్బారెడ్డి గార్లకు మైనర్లయినందున గార్డియన్ తల్లి కల్లం సుబ్బారెడ్డి భార్య సుబ్బమ్మ వీరి మైనారిటీ కాలమందు స్వాధీన పర్చుకొని మైనర్లు మేజర్లు కాగానే వారికి స్వాధీనము చేసి వారు సంపూర్ణ హక్కులతో అనుభవించేలాగున మొదలగు సంగతులతో 29—11—1967వ తేదీన వ్రాసి యిచ్చినట్లు కనబడే వీలునామాను సదరు ముస్సంగి లక్షుమతిమ్మ వ్రాసియిచ్చి దరిమిలా చనిపోయిన దని చెప్పనూ ఆమె తోబుట్టువు మనుమరాలైన భవనం దమయింతమ్మవల్ల రిజిస్టరునిమిత్తం 1968 సం. మార్చి నెల 30వ తేదీన ఈ ఆఫీసులో దాఖలుచేయబడినది గనుక సదరు వీలునామా ఉత్పత్తి విషయమై మోపర్రు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో 1968 సం. మే నెల 15వ తేదీన పగలు 11 గంటలకు విచారణ వాయిదావేయబడినది గనుక సదరువాయిదా నాటికి సదరు వీలు ఉత్పత్తిని ఆక్షేపించదగోరు వారు సదరు వాయిదా నాటికి తమకుగల సాక్షి సాధనములతో స్వయముగా గాని లేక క్రమమైన వకీలు ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. సాక్షులకు సమ్మనులు చేయించుకోవలసినయెడల వాయిదాకు పది రోజులు ముందుగా హాజరయి సాక్షులకు సమ్మనులు చేయించుకోవచ్చును.

యస్. శ్యామలరావు, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు మోపర్రు, తేది 3—4—1968 } యం. ఎ. బి. ఎల్., సబ్ రిజిస్ట్రార్.

అమృతరావు లొంగిపోటం

తెనాలి కోర్టులో

తెనాలి, ఏప్రిల్ 18 : రాష్ట్రంలో ఉన్న ప్యాక్టరీని స్థాపించాలని కోరుతూ రెండుసార్లు నిరాహారదీక్ష పూనిన శ్రీ టి. అమృతరావు మొన్న ఇక్కడ ఒక కోర్టుకు లొంగిపోయారు. మైనం వేళావున్న నేరానికి 1967 సెప్టెంబర్ నుంచి శ్రీ అమృతరావు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

శ్రీ అమృతరావుకు, మరో ఇద్దరికి లక్షన్నర నెలలుగా సమిక్షలను అందజేయలేక పోయినందుకుగాను, వారి పై జామీను లివ్వడానికి నీలులేని వారంటూను తెనాలి సబ్‌జడ్జి మరియు మేజిస్ట్రేట్ ఇటీవల జారీచేశారు.

కృష్ణాజిల్లాలోని నాగాయిలంక తాలూకాలో ఒక సహకారసంఘంక్రింద భూములను యిప్పిస్తామని చెప్పి, తెనాలి తాలూకాలో కొంతమంది నుంచి పెద్ద మొత్తాలను యీ ముగ్గురు లీడికొని మోసగించారని క్షిప్తస్మృతి 120బి 406, 420 శిక్షణల క్రింద నేరారోపణ చేశారు.

అమృతరావుతో పాటు తక్కిన యిద్దరూ కూడ కోర్టులో లొంగిపోయారు. ఈ ముగ్గురికి జామీను యిచ్చారు.

నాగాలాండ్ గవర్నర్‌గా

బి. కె. నెహ్రూ

కోహిమా, ఏప్రిల్ 18 : నాగాలాండ్ కొత్త గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ అక్కడ శాంతి సుస్థిరతల రక్షణకు కృషిచేయగలమని ఉద్ఘాటించారు. శ్రీ బి. కె. నెహ్రూ నేటి ఉదయం గవర్నర్‌గా ప్రమాణ స్వీకారంచేశారు.

గమనిక

ఈ నెల 16వ తేదీ పత్రికలో "హిందూస్థాన్ నవుకా నిర్మాణ కేంద్రంలో 40 వ సరకుల రవాణా నవుక "విశ్వశక్తి" అని ప్రచురింపబడింది. అపరిపాటు "40వ"కు బదులు "48వ" అని గమనించగోర్తాము.

ఆ వార్తలోనే సరకుల రవాణా రేట్లు క్రింద మనం-టీలా "రు 75 కోట్లు" విదేశ మారకద్రవ్యం చెల్లిస్తున్నాం అన్న వాక్యంలో "రు 75 కోట్లు"కు బదులు "రు 175 కోట్లు" అని చదువుకొనగోర్తాము.

12వ తేది పత్రికలో "విశాఖలో ఆవిశుభ్రత" అనే శీర్షిక క్రింద "నేడు పురపాలక సంఘం యిచ్చిన పవుర సన్మానానికి" బదులు "అయిదు వేల క్రిందట యిచ్చిన పవుర సన్మానానికి" అని పాటకులను చదువుకొన గోరుచున్నాము. —సం.

ఏజెంట్లు కావలెను

భవని కార్పెట్సు & బెడ్‌షీట్సుకు ఆర్డర్లు పొందుటకు కమిషను పద్ధతిపై ఏజెంట్లు కావలెను. వివరాలకు: G. K. S. Handloom Textiles, Bhavani, P. O, Via Erode.

ట్రూ సిస్టర్లు

నెలకు రు. 10 అ కాయితాల పద్ధతిన జపాన్ కాస్మెటిక్స్ & పౌండర్ పౌడర్ పౌండ్ Prince Traders, P. Box 1406, Delhi 6.

ప్రకటన

20సం:కె. విజయగోపాల్‌రెడ్డి అను పేద యువకుని చదివించుకొని దత్తుగాగాని యిల్లరికముగాగాని యుంచుకొనగోరువారు కావలెను. వివరములకు కె. విజయగోపాల్‌రెడ్డి, వెంకట్రావుపల్లె, వయా ఆత్మకూరు నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

కావలెను

"జాపెక్స్" అల్‌వర్జిన్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌కు 35% కమిషన్ & టి. ఏ. పద్ధతిపై అమ్ముటకు ఇండియా అంతటా పార్ట్ టైం పూర్తి టైం ఏజెంట్లు కావలెను. శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి. JAPEX (INDIA) (APM 58), P. B. 1405, Delhi-6)

నోటీసు

న్యూఏసియాటిక్ యిన్సూరెన్సు కంపెనీచే సమయం వెంకటస్వామి అనే ఆయనకు యివ్వబడిన పోలీసు వెం.59165897 యొక్కడూప్లికేటు పోయినదని తెలుపబడినది. యీ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఒక నెల రోజులలోగా అభ్యంతరములు తెలుపక పోయిన యెడల సదరుపోలీసుమీద Surrender Value ఆయనకు చెల్లించబడును. డివిజనల్ మేనేజర్ L.I.C. of India మచిలీపట్నం. 19.4.68.

వాయిదాల చెల్లింపు పద్ధతిన ట్రాన్సిస్టర్ రు.250/— విలువగల న్యూమోడల్ 'రికో' 3 బ్యాండ్ ఆల్‌వర్జిన్ పోర్టబుల్ (ట్రాన్సిస్టర్ నెలకు రు.20/—వంతున వాయిదాలపై చెల్లించి, పొందండి. స్టాకు పరిమితం. వేడ్రాయండి. Indo Japan Radio Corporation Kashmere Gate, (40) Delhi 6.

ట్రెయినింగ్

నెలకు రు. 120నుండి రు.220 జీతములుగల టెలిపోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులగను, సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లుగను P. U. C., H. S. C. S. S. L. c. & Matric passed or Failed (Boys & Girls)కు శిక్షణ యివ్వబడును. రు. 1 ఎం. ఒ. పంపిన ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారం అడ్మిషనుకు పంపబడును. Principal, B. T. & T. T. College, 1/14, Brodipet, Guntur-2. (Regd by Govt)

నాగార్జున సాగర్

"ఆంధ్రకు కేంద్రం ఋణం మంజూరు"

మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి అభ్యంతరం

బొంబాయి, ఏప్రిల్ 18—కేంద్రం ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నాగార్జున్ సాగర్‌కోసం కోటి రూపాయలు మంజూరు చేసిన విషయము నాస్వపక్షానికి అది అత్యంత క్లిష్టపరిస్థితి సమస్య అని, దాన్ని తాము ఎదుర్కొనవలసి వుంటుందని మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ ప్రకటించారు.

ఆయన ఇలా అన్నారు :

"మనం ఈ విషయంపై సుప్రీం కోర్టుకైనా పోవాల్సి వుంటుంది. లేదా కేంద్రం అనుమతికి ఆగకుండా మన సొంత నీటి పారుదల ప్రాజెక్టులనైనా ప్రారంభించాలి."

ఆంధ్రకు నాగార్జునసాగర్‌కై కేంద్రం కోటి రూపాయలు మంజూరు చేసే ముందు, దీనితో సంబంధం వున్న రాష్ట్రాలను సంప్రదించి వుండవలసింది అని. ఆయన నిలేరులో ఆంధ్రకు కోటి రూపాయల మంజూరు అయ్యాయన్న పత్రికా వార్తలపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

ఈ ఋణం మంజూరు విషయంలో కేంద్రాన్ని వివరణ అడిగి మహారాష్ట్ర ప్రభుత్వం తెలుసుకుంటుందని శ్రీ చవాన్ అన్నారు. తనకు జ్ఞాపక ముస్తంతవరకు లోగడ కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. యల్. రావు, ఆంధ్రకు క్రెడిట్ గేట్‌ల విషయమై అడుగులు వచ్చే ముందు పార్లమెంటుకు తెలియ జేస్తామని, పార్లమెంటుకే పోలీ యిచ్చివున్నారని శ్రీ ఎస్. బి. చవాన్ అన్నారు.

నాగార్జున సాగర్‌కు ఋణం మంజూరు చేయడం పరోక్షంగా క్రెస్టుగేట్‌ల నిర్మాణానికి అనుమతి ఇవ్వడమేనని ఆయన వ్యాఖ్యానించారు.

—:o:—

కమల్‌పూర్‌లో కాల్పులు

అయిదుగురికి గాయాలు

అగర్తలా, ఏప్రిల్ 18: ఉత్తర ప్రాంతపు సబ్ డివిజనల్ కేంద్ర స్థానమయిన కమల్‌పూర్‌లో ఆదివారం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయాన్ని చుట్టుముట్టిన ప్రదర్శకుల గుంపుపై పోలీసులు కాల్పులు జరిపినప్పుడు అయిదుగురు వ్యక్తులు గాయపడ్డారు.

ఈ గుంపు సబ్‌డివిజనల్ అధికారి కార్యాలయాలను సబ్‌జైలుదిని ధ్వంసం చేశారు. ఈ సంఘటన నిన్న జరిగినట్లు, పోలీసులు అధికారయుతంగా తెలియచ్చింది.

గాయపడినవారిలో ముగ్గురిని స్థానిక ఆసుపత్రిలోచేర్చారు. సబ్ డివిజనల్ కార్యాలయమలోని కొందరు ఉద్యోగులపై ప్రదర్శకులు దాడి చేసి కొట్టినట్లు తెలిసింది.

గుంపు దమనకాండ చర్యలను ప్రారంభించే నరికి ముందట ఆ ప్రాంతంలో 144 వ సెక్షన్‌ను ప్రవేశపెట్టారు. అయినా లాభం లేకపోయినందుకు గుంపును చెదర గొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

పట్టణంలో వెంటనే కర్ఫ్యూ విధించారు. గుంపు ప్రదర్శనకు కారణం యింకా తెలియలేదు. పోలీసు సూపరింటెండెంట్ ఆదివారం జిల్లా మేజిస్ట్రేటు గత రాత్రి కమల్‌పూర్ వెళ్ళారు.

కొసిగిన్-అయూబ్ చర్చలలో కొన్ని అంశాలపై విభేదాలు

4 గంటల సేపు సుదీర్ఘంగా సంప్రదింపులు

సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్-పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు అనుకోకుండా మూడు గంటల 40 నిముషాల సేపు జరిపిన సుదీర్ఘమైన చర్చలలో పరస్పరం ఆమోదప్రపంచాని కొన్ని అంశాలను ఎదుర్కొన్నారు.

రావల్పిండి, ఏప్రిల్ 18: భారత్‌కు పెద్దఎత్తున రష్యా ఆయుధ సహాయం, కమ్యూనికేషన్లు నెలకొల్పుకొనడానికిగాను రష్యా ఉపగ్రహాన్ని పాకిస్తాన్‌కు చెందిన పెషావర్ విమానాశ్రయాన్ని అమెరికా వినియోగించుకొనడం సమస్యలపై చర్చలలో ఉభయ నాయకులు క్లిష్టపరిస్థితిని ఎదుర్కొన్నట్టు విశ్వసించబడుతున్నది.

సమావేశానంతరం పాకిస్తాన్ అధికార (ప్రతినిధి సమాధాన కుదిరిన అంశాలను గురించి సూచించారుకాని, సమాధానం కుదరని అంశాలపై ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

ఉభయ నాయకుల మధ్య సమావేశం నాలుగు గంటలసేపు జరిగింది. వారి సలహాదారుల బృందం వేరే గదిలో సమావేశం జరిపారు.

ఆ తర్వాత చివరిలో శ్రీ అయూబ్, శ్రీ కోసిగిన్‌లో 18 నిముషాలసేపు తమ బృందాలలో కలసి చర్చలు జరిపారు. ఆ సందర్భంలో తమ ప్రయివేటు చర్చల సరళిని గురించి వివరించారు.

ఈ చర్చలు తమ సంబంధాలను మరింత బలపరచడానికి తోడ్పడగలవని శ్రీ అయూబ్ ఖాన్ చెప్పినట్లు ఒక (ప్రతినిధి చెప్పారు.

అన్ని ఉద్రిక్తతలను సడలింపజేయడమే తమ (ప్రధానలక్ష్యమని నాయకులు తనకు చెప్పినట్లు ఆయన తెలిపారు.

శ్రీ కోసిగిన్, శ్రీ అయూబ్‌లు రేపుఉదయం మళ్లీ కొద్దిసేపు సమావేశం జరుపుతారు. ఆ తర్వాత శ్రీ కోసిగిన్ లాహోర్ బయలుదేరి వెడతారు. శ్రీ కోసిగిన్ శనివారం కరాచీవెళ్లి అక్కడ రాత్రి గడుపుతారు. అప్పటికే ఆయన పాకిస్తాన్ పర్యటన ముగుస్తుంది. ఆయన స్వదేశానికి బయలుదేరేముందు సంయుక్త ప్రకటన విడుదల కాగలదు.

భారత్ పై ఖరీదీ కోసిగిన్ సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : నిన్న రావల్పిండిలో సోవియట్ (ప్రధాని అలెక్సీ కోసిగిన్ చేసిన ప్రసంగం, భారత్—పాకిస్తాన్ సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకొనడం వాంఛనీయమన్న భారత్ పైఖరిని సోవియట్‌యూనియన్ అంగీకరిస్తున్నట్టు స్పష్టం చేయడమే తోడ్పడింది.

శ్రీ కోసిగిన్ నిన్నరాత్రి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తన గౌరవార్థం చేసిన విందులో మాట్లాడుతూ, "ఇంకా అధిగమించని చిక్కులు వున్నప్పటికీ, ప్రస్తుత సమస్యల పరిష్కారంతో ఒకదాని తర్వాత మరొకదాన్ని తీసుకొనడానికి భారత్—పాకిస్తాన్‌లు కృషిచేయగలవని తాము విశ్వసిస్తున్నామన్నారు.

భారత్, పాకిస్తాన్ సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకొనవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ కోసిగిన్ చెప్పిన విషయం నేటి ఉదయం పాకిస్తాన్ రేడియో చేసిన ప్రసారంలో ప్రస్తావించకపోవడం గమనించదగినది.

"ఇక్కడ తమ ఆధిపత్యాన్ని నెలకొల్పుకుని మతి లేకుండా ఈ సమస్యను ప్రస్తావించినందుకు సభ్యులను విమర్శించారు. అలహాబాద్‌లో జరిగిన సంఘటనలవంటి వాటిపై సభ లోగడ మూడుసార్లు చర్చించిందని, అలహాబాద్‌లో జరిగిన సంఘటనలు దురదృష్టకరమైనవని, ఉత్తర ప్రదేశ్‌లో పరిస్థితిపై చర్చ తర్వాత జరుగుతుందని ఆ సరకైతే ఆ చర్చ సందర్భంలో హోంమంత్రి వారికి సమాధాన మివ్వనవచ్చునని అన్నారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, అలహాబాద్‌లో జరిగిన సంఘటనలు నాలా తీవ్రమైనవిగా పేర్కొంటూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రపతి పాలనలో వున్నది కనుక హోంమంత్రి ప్రకటన చేయడం ఆయన బాధ్యత అని అన్నారు.

అలహాబాద్‌లో మృతుల సంఖ్య 7కి పెరుగుదల

అలహాబాద్, ఏప్రిల్ 18 : కత్తిపోట్లకు గురి అయిన అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కమల్ ద్వివేది నిన్న రాత్రి ఆసుపత్రిలో మరణించడంతో గత రెండు రోజులలో కత్తిపోట్లవల్ల మరణించిన వారి సంఖ్య 7 కి పెరిగింది.

కర్ఫ్యూ పొడిగింపు

అలహాబాద్, ఏప్రిల్ 18—నగరంలో ఇంకా ఉద్రిక్త పరిస్థితి నెలకొని వున్న కారణంగా కర్ఫ్యూ రేపు సాయంత్రం 4 గంటల దాకా పొడిగించారు. నేడు నగరంలో ఎలాంటి సంఘటనలు జరిగినట్టు వార్తలు రాలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నట్టు అలహాబాద్ జిల్లా మేజిస్ట్రేటు, కాన్పూర్ విభాగం డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు పత్రికా విలేకరులకు తెలిపారు. నేటి సాయంత్రంవరకు దాదాపు 200 మందిని అరెస్టు చేసినట్టు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేశారు. ఇప్పటివరకు అదుపులోకుంటున్నట్టు కనబడుతున్నదని, ఇది చాల దురదృష్టకరమైన విషయమని మనం సహనంతో వుండి, మన చర్యలు విషయంలో చాలా సూక్ష్మబుద్ధంగా వ్యవహరించాలని, ఇది ఒక్కటే దీనికి పరిష్కార మార్గమని ఆయన అన్నారు.

(ప్రతిపక్ష సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18—ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రకటన చేయక పోవడం ద్వారా దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ తమ కర్తవ్యాన్ని నిర్వహించలేదని క్రోధోద్రిక్తులైన ప్రతిపక్ష సభ్యులు నేడు లోక్‌సభలో విమర్శించారు.

ప్రశ్నోత్తరాల సమయానంతరం శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ ఇంద్రజిత్ గుప్తా, శ్రీ జ్యోతిర్మయీబాసు, శ్రీ జార్జి ఫెర్నాండెజులు లేచి నిలబడి సావధాన తీర్మానాలపై ప్రకటన చేయాలని కోరారు.

సభాపతి డాక్టర్ సంజీవరెడ్డి తమ అనుమతి లేకుండా ఈ సమస్యను ప్రస్తావించినందుకు సభ్యులను విమర్శించారు. అలహాబాద్‌లో జరిగిన సంఘటనలువంటి వాటిపై సభ లోగడ మూడుసార్లు చర్చించిందని, అలహాబాద్‌లో జరిగిన సంఘటనలు దురదృష్టకరమైనవని, ఉత్తర ప్రదేశ్‌లో పరిస్థితిపై చర్చ తర్వాత జరుగుతుందని ఆ సరకైతే ఆ చర్చ సందర్భంలో హోంమంత్రి వారికి సమాధాన మివ్వనవచ్చునని అన్నారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, అలహాబాద్‌లో జరిగిన సంఘటనలు నాలా తీవ్రమైనవిగా పేర్కొంటూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రపతి పాలనలో వున్నది కనుక హోంమంత్రి ప్రకటన చేయడం ఆయన బాధ్యత అని అన్నారు.

అలహాబాద్‌లో మృతుల సంఖ్య 7కి పెరుగుదల

అలహాబాద్, ఏప్రిల్ 18 : కత్తిపోట్లకు గురి అయిన అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కమల్ ద్వివేది నిన్న రాత్రి ఆసుపత్రిలో మరణించడంతో గత రెండు రోజులలో కత్తిపోట్లవల్ల మరణించిన వారి సంఖ్య 7 కి పెరిగింది.

కర్ఫ్యూ పొడిగింపు

అలహాబాద్, ఏప్రిల్ 18—నగరంలో ఇంకా ఉద్రిక్త పరిస్థితి నెలకొని వున్న కారణంగా కర్ఫ్యూ రేపు సాయంత్రం 4 గంటల దాకా పొడిగించారు. నేడు నగరంలో ఎలాంటి సంఘటనలు జరిగినట్టు వార్తలు రాలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నట్టు అలహాబాద్ జిల్లా మేజిస్ట్రేటు, కాన్పూర్ విభాగం డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు పత్రికా విలేకరులకు తెలిపారు. నేటి సాయంత్రంవరకు దాదాపు 200 మందిని అరెస్టు చేసినట్టు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేశారు. ఇప్పటివరకు అదుపులోకుంటున్నట్టు కనబడుతున్నదని, ఇది చాల దురదృష్టకరమైన విషయమని మనం సహనంతో వుండి, మన చర్యలు విషయంలో చాలా సూక్ష్మబుద్ధంగా వ్యవహరించాలని, ఇది ఒక్కటే దీనికి పరిష్కార మార్గమని ఆయన అన్నారు.

అలహాబాద్ పరిస్థితి అదుపులో

పెంచేందుకు తీవ్ర చర్యలు

లోక్‌సభలో హోంమంత్రి చవాన్ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : అలహాబాద్‌లో మంగళవారం, బుధవారంనాడు జరిగిన అల్లర్లలో ఆరుగురు మరణించారని, హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు. వీరిలో మెజారిటీ, మైనారిటీ వర్గాలకు చెందినవారు కూడా కలరన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనపై చర్చకు శ్రీ చవాన్ సమాధానం ఇస్తున్న సందర్భంలో అలహాబాద్‌లో జరిగిన సంఘటనలను గురించి ప్రస్తావిస్తూ, మళ్లీ అల్లర్లు చెలరేగడం తమకు విచారాన్ని కలిగించిందన్నారు.

విభిన్న వర్గాలమధ్య విశ్వాసం, అవగాహన సాధించడానికి అన్ని రాజకీయపక్షాలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మత సామరస్య పరిరక్షణలో మద్దతు ఇవ్వడానికి జనసంఘం నాయకుడు శ్రీ వాజపాయీ ముందుకు వచ్చినందుకు ఆయన హర్షం తెలిపారు.

దేశం వర్గకలహాలతతో పరుగెడుతున్నట్టు కనబడుతున్నదని, ఇది చాల దురదృష్టకరమైన విషయమని మనం సహనంతో వుండి, మన చర్యలు విషయంలో చాలా సూక్ష్మబుద్ధంగా వ్యవహరించాలని, ఇది ఒక్కటే దీనికి పరిష్కార మార్గమని ఆయన అన్నారు.

(ప్రతిపక్ష సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18—ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రకటన చేయక పోవడం ద్వారా దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ తమ కర్తవ్యాన్ని నిర్వహించలేదని క్రోధోద్రిక్తులైన ప్రతిపక్ష సభ్యులు నేడు లోక్‌సభలో విమర్శించారు.

ప్రశ్నోత్తరాల సమయానంతరం శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ ఇంద్రజిత్ గుప్తా, శ్రీ జ్యోతిర్మయీబాసు, శ్రీ జార్జి ఫెర్నాండెజులు లేచి నిలబడి సావధాన తీర్మానాలపై ప్రకటన చేయాలని కోరారు.

సభాపతి డాక్టర్ సంజీవరెడ్డి తమ అనుమతి లేకుండా ఈ సమస్యను ప్రస్తావించినందుకు సభ్యులను విమర్శించారు. అలహాబాద్‌లో జరిగిన సంఘటనలువంటి వాటిపై సభ లోగడ మూడుసార్లు చర్చించిందని, అలహాబాద్‌లో జరిగిన సంఘటనలు దురదృష్టకరమైనవని, ఉత్తర ప్రదేశ్‌లో పరిస్థితిపై చర్చ తర్వాత జరుగుతుందని ఆ సరకైతే ఆ చర్చ సందర్భంలో హోంమంత్రి వారికి సమాధాన మివ్వనవచ్చునని అన్నారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, అలహాబాద్‌లో జరిగిన సంఘటనలు నాలా తీవ్రమైనవిగా పేర్కొంటూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రపతి పాలనలో వున్నది కనుక హోంమంత్రి ప్రకటన చేయడం ఆయన బాధ్యత అని అన్నారు.

అలహాబాద్‌లో మృతుల సంఖ్య 7కి పెరుగుదల

అలహాబాద్, ఏప్రిల్ 18 : కత్తిపోట్లకు గురి అయిన అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కమల్ ద్వివేది నిన్న రాత్రి ఆసుపత్రిలో మరణించడంతో గత రెండు రోజులలో కత్తిపోట్లవల్ల మరణించిన వారి సంఖ్య 7 కి పెరిగింది.

కర్ఫ్యూ పొడిగింపు

అలహాబాద్, ఏప్రిల్ 18—నగరంలో ఇంకా ఉద్రిక్త పరిస్థితి నెలకొని వున్న కారణంగా కర్ఫ్యూ రేపు సాయంత్రం 4 గంటల దాకా పొడిగించారు. నేడు నగరంలో ఎలాంటి సంఘటనలు జరిగినట్టు వార్తలు రాలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నట్టు అలహాబాద్ జిల్లా మేజిస్ట్రేటు, కాన్పూర్ విభాగం డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు పత్రికా విలేకరులకు తెలిపారు. నేటి సాయంత్రంవరకు దాదాపు 200 మందిని అరెస్టు చేసినట్టు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేశారు. ఇప్పటివరకు అదుపులోకుంటున్నట్టు కనబడుతున్నదని, ఇది చాల దురదృష్టకరమైన విషయమని మనం సహనంతో వుండి, మన చర్యలు విషయంలో చాలా సూక్ష్మబుద్ధంగా వ్యవహరించాలని, ఇది ఒక్కటే దీనికి పరిష్కార మార్గమని ఆయన అన్నారు.

ఆంధ్రలో పర్యటన

సంవర్ధక కేంద్రం

(ప్రపంచ ఆహార సంస్థ సెలకొల్పే సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 18— వ్యవసాయ సమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో 10 లక్షల డాలర్ల ఖర్చుతో కరువు సంపన్నక కేంద్రం ఏర్పాటును తాత్కాలికంగా పరిశీలించింది.

ఆహారం శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. కృష్ణారావు నేడిక్కడ ఈ విషయాన్ని చెప్పి దిన్నూ ఈ కేంద్రం పశువుల కార్యక్రమాలకు నివారణను "లాస్టిన్" మందును ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. ఈ పాలెక్కువ ఖర్చును కృత్యాధనంచి నిముక్తి సంస్థ భరిస్తుంది.

—:o:—

సామాన్య వ్యక్తులకు ప్రావిడెంట్ ఫండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : సామాన్య ప్రజానీకానికి ప్రావిడెంట్‌ఫండ్ సౌకర్యం కల్పించే బిల్లును ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వ్యక్తుల దీర్ఘకాలిక పొదుపునకు ఉద్దేశించిన ఈ నిధిని స్టేట్‌బ్యాంక్, దాని అనుబంధ సంస్థలద్వారా కేంద్రం నిర్వహిస్తుంది.

జులై 1న ఈ పథకం ప్రవేశపెట్టబడగలదని, 1968—69 లో పథకాలు మొత్తం 10 కోట్ల రూపాయలమేరకు వుండగలవని ఈ బిల్లుకు అనుబంధించిన ఆర్థిక పత్రం తెలిపింది.

పాకిస్తాన్ రష్యా ఆర్థిక సహాయం

కలాబాగ్ వద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై

రావల్పిండి,

విశ్వాంతరాళంలో విలయం

వాషింగ్టన్, ఏప్రిల్ 19:— "విశ్వం అనంతమని అనుకొంటున్న ఈ విశ్వం అనంతమైనది కాదు. కాకపోగా అది పరిమిత కారంలో వున్నది. దాని పరిమాణం పరిమితమైనది. ఆ కారణంగా వేయి కోట్ల సంవత్సరాలలో అది అయోమయంగా మారి పోయే అవకాశం వున్నది."

అమెరికా నావాదళం పరిశోధకులు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ యిందుకు గట్టి సాక్ష్యం మొదటిసారిగా తమకు లభించినదని వెల్లడించారు.

ఎయిరోబీ రాకెట్ ప్రయోగం ద్వారా కొత్త పరిణామాలు తాము కనుగొన్నామని, తరతరాలుగా నక్షత్రాలు కలవి వేస్తున్న జగద్విస్ఫురణకు సంబంధించిన అతి ముఖ్యమైన ప్రశ్నకు ఈ పరిణామాలవల్ల ఖచ్చితమైన సమాధానం లభించేటట్లు కన్పిస్తోందని వారు అన్నారు.

లక్షలాది నక్షత్రాలతో నిండిన నక్షత్ర మండలంలో కూడా విస్తరిస్తున్న విశ్వం, ఎల్లప్పుడూ విస్తరించే అనంత పదార్థమా? లేక అంతమనేది వుంది, విస్తరణ క్రమేపీ తగ్గి విపర్యాస పరిణామాలతో ఒక దశలో అగిపోయే పదార్థమా అన్నదే శాస్త్రవేత్తలను ఎదుర్కొంటున్న ప్రశ్న.

నౌకాదళ పరిశోధనాలయానికి చెందిన డాక్టర్ రిచర్డ్ సి. హ్యూస్ అయిదుగురు సభ్యులతో కూడిన పరిశోధనా బృందం పరిశోధనాంశాలను తెలియజేస్తూ ఈ విశ్వానికి పరిమితులు అనేవి వున్నాయని తమకు లభించిన ఆధారాలు గట్టిగా నిరూపిస్తున్నాయన్నారు. పరిమితమైన విశ్వాంతరాళం పర్యులాకారంలోపల విస్తరణ పరిమితిని చేరుకొన్నప్పుడు నక్షత్ర మండలాలన్నీ కుంచించుకుపోయి, విశ్వాంతరాళంలో పుష్కలపదార్థాలతో, రేడియేషన్‌తో ఒక పెద్ద అగ్ని గోళంగా తయారవుతాయని ఆయనచెప్పారు.

గత సెప్టెంబర్‌లో సెక్సికోసీటుగా 100 నైట్రోజన్ ఎత్తుకు ఎగిసిపోయిన ఎయిరోబీ రాకెట్, పాలపుంత ఆవల నక్షత్ర మండలాలలో కొన్ని కాశ్మీర్ ఎక్స్‌రేలను కనుగొన్నదని ఆయన తెలిపారు.

లక్షలాది నక్షత్ర పీఠములమధ్య వున్న ఖాళీ ప్రదేశమంతా కూడా ఇనిషలకన్నదానా కనుగొనబడుతుందంటే బలపడుతుందంటే వున్న లక్షల ఫెలవ్‌స్టార్ పీఠాలు వేడి పుట్టుపంటిపడినదనితో గండిపుట్టుట్టు, రేడియేషన్‌నుంచి గాలించిందని ఆయన వివరించారు.

అంతే కనుంచా అన్ని నక్షత్ర పీఠములు కలిపితే ఎంత వుంటుందో దానికి 100 రెట్లు పదార్థం ఆఫర్ రూపంలో —నక్షత్ర పీఠములమధ్య ఖాళీ ప్రదేశాలలోచెల్లా చెదురుగావున్నట్లు తేలిందని ఆయన చెప్పారు.

పర్యులాకారంలో అని, అంతం వుంటే విశ్వానికి విశ్వంలోని కొంత పరిమాణంలో పదార్థం వుండడం అవసరమని, అయితే యిప్పుడు అక్కడవున్న పదార్థం అనంతమైన, నిత్య వ్యాప్తమైన విశ్వానికి కావలసినదానికన్న ఎక్కువగా వున్నదని ఆయన అన్నారు.

కంటితో చూసినప్పుడు కన్పించేదానని బట్టి ఈ విశ్వానికి అంచులు వున్నాయని, జగద్విస్ఫురణక పరిశోధకులు భావించారని, అయితే నక్షత్ర మండలాల సమూహం పర్యులాకారపు విశ్వానికి కావలసిన పదార్థాలలో చాలా తక్కువ భాగంగా మాత్రమేవున్నట్లు, కనుగొన్నప్పుడు వారు ఆశ్చర్యపోయారని ఆయన చెప్పారు. దీనితో యింతవరకు పరిశోధకులు ఈ విశ్వం అనంతమైనదా లేక పరిమితమైనదా అన్న విషయంలో ఖచ్చితమైన అభిప్రాయానికి రాలేకపోయారని, యిందుకుకారణం విశ్వం లో సంపన్న పదార్థం ఎంతవున్నదో వారికి ఖచ్చితంగా తెలియదని ఆయన అన్నారు.

ఇప్పుడు ఎయిరోబీ రాకెట్ పరిశోధనలవల్ల, పరిమితమైన విశ్వానికి అవసరమయ్యే సంపూర్ణ పర్యులాన్ని తయారు చేయగల పదార్థం విశ్వంలోపల తగినంతగా వున్నట్లు తేలిందని ఆయన చెప్పారు. (యు. ఎన్. ఐ.)

నెరవేరిన పరిశ్రమల శాఖ సంఘం రజతోత్సవములో పాల్గొన్న శాఖా మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రసంగిస్తున్నారు. వేదికపై మంత్రి శ్రీ రత్నరాజు, రమణి నాయుడు, ఖాదీబోర్డు చైర్మన్ శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజు ఉన్నారు.

మోరి చేనేత సంస్థ రజతోత్సవాలు

రాజోలు, ఏప్రిల్ 19 : రాష్ట్రపతి అవార్డును పొంది, దేశవ్యాప్తగన్న మోరి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయసంఘం రజతోత్సవము ఈనెల 12న వైభవోపేతంగా జరిగింది. సహకారశాఖామాత్యులు శ్రీ కె. నిజలింగప్పగారు, దేవాదాయశాఖామాత్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు, ఖాదీబోర్డు చైర్మన్ శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, కేంద్ర సహకారబ్యాంకు అధ్యక్షులు శ్రీ పెన్మత్సి సత్యనారాయణరాజు, శాసనసభ్యులు శ్రీయుతులు నైనాల గణేశ్వరరావు, గెడ్డం పుపోలక్ష్మి, రాజోలు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం, సహకారశాఖకు చెందిన పలువురు అధికార అనధికార ప్రముఖులు సంఘ అధినేతలు ఘనస్వాగతమిచ్చి సభా తాళములతో పూలదండ సంఘ కార్యాలయములో అల్పాహారమిందు చిచ్చిరి. సంఘములో ఉత్పత్తియగుచున్న ఉన్నత ప్రామాణ్యము కలిగి, వ్యాతిగడించుచున్న 120 నెంబరు 100 నెంబరు చేనేతవస్త్రములను అతిథులు తిలకించి ముగ్ధులయ్యారు. రజతోత్సవ ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ కుందేటి సత్యనారాయణమూర్తి నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభకు దేవాదాయశాఖామంత్రి శ్రీ రామలింగారాజు అధ్యక్షత వహించారు. శ్రీ నిలా నిజలింగప్ప గారు గీతము పాడగా సభ ప్రారంభమైనది. సంఘాధ్యక్షులు శ్రీ కుందేటి సత్యనారాయణమూర్తి తమ సంస్థ 1937 లో, కేవలం 26 మంది సభ్యులతో రూ. 136 పెట్టుబడితో శ్రీయుతులు ఓంకార రావు, పంచాయతీ, సుబ్బారావు స్థాపించిన ఈ సంఘము ఇప్పుడు 622 పురుషులు, 300 మంది స్త్రీ సభ్యులను కలిగి రూ. 1 లక్షా 33 వేల పెట్టుబడితో 820 బగ్గములకు పనికల్పించుచూ రూ. ఒకటన్నా ఏబది రెండువేలు జీతమునిచ్చి కలిగి ఏటా రూ. 12 లక్షలు విలువగల నేతయు వస్త్రములను ఉత్పత్తి చేయుచూ, ఢిల్లీ, హైదరాబాద్ సూరత్ బజారులలోనూ, విజయవాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, నర్సాపురం, ద్వారపూడి, భీమవరములలో ప్రత్యేక డిపోల ద్వారా అమ్మకము జరుపుచూ, ఆంధ్ర చేనేత సహకార సంఘమునకు హెచ్చుకారము వస్త్రములను సరఫరా చేయుచున్నదని తెలియజేశారు. సరంలో ఈ సంఘమునకు అధినేతలుగా ఉండి, అభివృద్ధికి కృషిచేసిన వారలకు, చిరకాలంనుండి ఈ సంఘ అభ్యున్నతమునకు శ్రీ రామలింగరాజు జరుపుచున్న సహాయ సహకారములకు కృతజ్ఞతను వెల్లడించిరి. 1961లో జెనుగూరులో జరిగిన అఖిల భారత చేనేత ప్రదర్శనములో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ సంఘములకు అవార్డు యిచ్చినదియూ, బీహారు రాష్ట్రసమయములో బాధితులు సహాయమందికి వస్త్రములను నిరాశ్రయులకు ప్రధానమంత్రి కృతజ్ఞత తెలుపుచూ, యోగ్యతాపత్రము ఒసగినదియూ తెలియజేశారు. సుమారు 10 వేలమంది పారిశ్రామికులకు ఆధారభూతమైన ఈ సంఘమునకు రూ. 3 లక్షల మాత్రమే సెంట్రల్ బ్యాంకు క్షేమ క్రెడిట్ ఇచ్చుచున్నదనియూ ఈ మొత్తం ఎంతమాత్రమూ సరిపడుటలేదని, దీనిని రూ. 5 లక్షలకు పెంచవలసినదిగానూ, సంఘమునకు విశాలమైన భవనము నిర్మించుకొనుటకుగాను అనువైన స్థలము సేకరించి ప్రభుత్వము కొంత మొత్తం గ్రాంటుగా ఇప్పించవలసినదిగా కోరిరి. మంత్రి ద్వయము సంఘము తరపున శ్రీ చింతా సూర్యప్రకాశరావు స్వాగతపత్రమును సమర్పించిరి. ఈ రజతోత్సవ శుభసమయములో సంఘ నిధుల్లోనికిగాను శ్రీ బళ్ల నీలకంఠేశ్వరరావు, నేతబట్టివారలకుగాను శ్రీ బళ్ల పీర్రాజు రజతపూర్ణకుంభ ఫలములను బహుమతి ప్రదానోత్సవము జరిపిరి.

ఉత్సవము జయప్రదము కావలెనని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మంత్రి శ్రీ సిద్ధారెడ్డి, శ్రీయుతులు మాదాని సోమప్ప, ప్రజ్ఞ కోటయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు శుభసందేశములను పంపిరి.

సహకారశాఖామాత్యులు తమ ప్రారంభోపన్యాసములో చేనేత పరిశ్రమకు కావలసిన సహాయ సంపత్తులు ఒనగార్చుటలో ప్రభుత్వము సర్వవిధముల ప్రయత్నించుచునే యున్నదనియూ, అధునాతన పద్ధతులు అవలంబించి తక్కువఖరీదుకు వస్త్రములను తయారు చేసి, ఎప్పటికి విదేశ మార్కెట్టులలో ప్రవేశ [illegible] పంచి భవిష్యత్తు కలదని తెలియజేశారు. [illegible] అధ్యక్షులు శ్రీ [illegible] బ్యాంకులవారి క్షేమ క్రెడిట్ [illegible] తెలుపుచూ, సహకార [illegible] సంఘ [illegible] శ్రీ [illegible] లక్ష్మీకాంతం [illegible] ప్రసంగించారు.

ప్రధాని కలకత్తా పర్యటన

(1 వ పేజీ తరువాయి)

[illegible] లేదు అయినా అన్నారు.

ప్రధానమంత్రి అలోచనలు కూడా వెళ్ళి, ముఖ్యమంత్రి పశ్చిమబెంగాల్ ఆ సమయంలో [illegible] ఉన్నందున ప్రధాన మంత్రులక్కడ [illegible] అవసరం కలుగకపోవచ్చు [illegible] నివరించారు.

పశ్చిమ బెంగాల్ లో వ్యాప్తమవుతున్న [illegible] ప్రధాన మంత్రి కలకత్తా పర్యటనలో [illegible] పరిస్థితిని పరిశీలించడం అత్యవసరమని ప్రధానమంత్రి అన్నారు.

ప్రధానమంత్రి కలకత్తా పర్యటన ఆక్కడి పరిస్థితిపై సంపూర్ణ ప్రభావాన్ని కలిగించిందని అయన పునరుద్ఘాటించారు.

విదేశాలనుంచి పార్టీలకు డబ్బు

(1 వ పేజీ తరువాయి)

నివేదించ వీలుకలదు శ్రీ సి. కె. భట్టాచార్య ప్రశ్నించారు. శ్రీ చవాన్ సమాధానమిస్తూ, సభలో స్థూలంగా వ్యక్తమైన ఒక అభిప్రాయాన్ని తాము ప్రెస్ కౌన్సిల్‌కు నివేదించ జాలమన్నారు.

భారతదేశంలోకి కమ్యూనిస్టు డబ్బు రావడంపై యిదివరలో ప్రశ్న వేసిన శ్రీ కె. ఎల్. నరసింహారావు, తాము చేపట్టిన మంత్రితో అంచ జేసిన సమాచారాన్ని గురించి ప్రశ్న వేశారు.

సభ్యుడు ఈ విషయాన్ని ప్రస్తావించడం పట్ల శ్రీ చవాన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని శ్రీ నరసింహారావు అయన అన్నారు. దేశంలోని రాజకీయ పక్షానికి అక్రమంగా డబ్బు వస్తున్నదా అన్నదే ప్రశ్న అనీ, అలా వస్తున్నట్లయితే తాము తప్పకుండా దర్యాప్తు జరుపుతామనీ, ఆయన అన్నారు. కాని ఈ సమాధానం చట్టబద్ధమైన పార్టీకి, చట్టబద్ధంగా అందుతున్నట్లయితే తాము అభ్యంతరపెట్ట జాలమన్నారు. రాజకీయ పార్టీలు చట్టబద్ధమైనవే ఉండి, జనసంఘం పార్టీలవలె అవి కూడా సమాధానం పొందుతున్నట్లయితే, తాము దర్యాప్తు జరుపజాలమన్నారు.

ఆ తర్వాత సభ్యులు, కొన్ని రాజకీయ పార్టీలకు అమెరికన్ డబ్బు చేరడంపై ప్రశ్నలు వేయడం సాగించారు.

సి. ఎల్. 480 రూపాయి నిధులు, పౌర దేశపు అగ్రిమ, సాంఘిక వ్యవస్థలు [illegible] ఉద్యమాలు, ఎగుమతులు [illegible] యిచ్చినట్లయితే మేలుకలదని [illegible] ఆయన తెలియజేశారు. [illegible] అధ్యక్షులు శ్రీ [illegible] తాము [illegible] సమాధానం [illegible] శ్రీ [illegible] లేకపోయే ప్రశ్నలు [illegible] ప్రశ్నించారు.

ఇవి కూడా జ్యోతిష్యానికి ప్రశ్నలు శ్రీ చవాన్ జవాబిచ్చారు. రాజకీయ పార్టీలకు అక్రమంగా, రహస్యంగా డబ్బు యిస్తేనే అక్రమంగా, రహస్యంగా డబ్బు యిస్తేనే అక్రమంగా, రహస్యంగా డబ్బు యిస్తున్నట్లయితే అది అత్యవసర ప్రమాదమేనని ఆయన అన్నారు.

కొన్ని సహకారం ప్రశ్నలకు, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం కోసం అధికారికగా నూడాదారి సంస్థ నుంచి డబ్బు పుచ్చుకుంటుందనే ఆని శ్రీ ఇ. కె. నాయర్ ప్రశ్నించగా 'ఈ ప్రశ్నకు నేను ఏలా సమాధానం యివ్వగలను' అని శ్రీ చవాన్ ఎదురు ప్రశ్న వేశారు.

కొసిగిన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: సోవియట్ ప్రధాని కొసిగిన్‌కు, పాకిస్థాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌కు మధ్య రావల్పిండిలో నేటి ఉదయం రెండవ ఘట్టం చర్చలు ప్రారంభమైనవని పాక్‌రేడియో ప్రకటించింది. కొసిగిన్ నేటి సాయంత్రం రావల్పిండినుంచి లాహోర్‌వెళ్ళారు.

ట్రావెలింగ్ సేల్స్‌మెన్ కావలెను

ప్రఖ్యాత నిత్యవాడుకవస్తువులు పరిచయం చేస్తూ అమ్మకాలు జరపడంలో మంచిఅనుభవముగల సేల్స్‌మెన్, తెలంగాణాజిల్లాలు, రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు, ఆంధ్రరాష్ట్రంలోని యితర ప్రాంతములందు పనిచేయుటకు కావలెను. వారు హైదరాబాద్‌లో ఉంటూ, భారీగా విక్రయమగునట్టి స్టాక్టు, స్టీట్లు మరియు డబ్బాలలో నిల్వచేసినవస్తువులు అమ్మకము వృద్ధిపరచాలి. అర్హతలు: 30 యేండ్లలోపువయస్సు, ముఖ్యంగా పట్టభద్రులైన మంచివి. అమ్మకంలో మంచిఅనుభవం, కష్టించి పనిచేసి అభివృద్ధిగోరుకునే, నమ్మకమైన క్రమముతప్పక పనిచేయుటలో అభ్యర్థులు యోగ్యులు కావాలి. వారిస్థానికభాష వచ్చియుండాలి. పూర్తి నెలసరి ఆదాయము రు350 లేక అంతకుతక్కువ, అర్హతల ప్రకారంయిస్తూ ట్రావెలింగ్ అలవెన్సుకూడా యివ్వబడును. క్యాష్ సెక్యూరిటీ అవసరం. వయసు, విద్య, అనుభవం తీయుచున్నజీతము, కోరేజీతమువివరములతో బాక్సునెం. 1335, C/O ఆంధ్రపత్రిక. పత్రికా—1కి వ్రాయకోరడమైనది.

ముఖ్య ప్రకటన

— ఆయుర్వేదమునందు మార్గదర్శకులు —

వైద్యరత్నం పి. ఎస్ వారియర్

ఆర్య వైద్యశాల

కొట్టక్కల్ (కేరళ)

మద్రాసు నందు తమ బ్రాంచిని

నెం. 1, కృష్ణమాచారి రోడ్,

నుంగంబాకం : : మద్రాసు 34

నందు ప్రారంభించుచున్నారు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 3/UBL of 15-4-1668

ఈక్రింది పనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను 21—5—1968 మ. 3.00 గంటల వరకు స్వీకరించి అదేరోజు మ. 3.30 గంటలకు తెరవబడు.

వ. నెం.	పని పేరు	ధరావతు మొత్తము	టెండరు ఫారము ఖరీదు
		రు	రు
1.	హుబ్లీడివిజనులో వివిధపోలులకు 1.7.68 మొదలు 30.6.69 వరకు పనులు నిర్వహించుట, మెటీరియల్స్ సరఫరా చేయుట.	1000	5—00
2.	పూణేడివిజనులో వివిధపోలులకు 1.7.68 మొదలు 30—6—69 వరకు రాతి కంకర ప్రాపుచేసి కుప్పలు చేయుట.	1000	5—00
3.	1.7.68 మొదలు 30.6.69 వరకు మెంగుళూరు పెంకులు పగైరా సరఫరా చేయుట.	500	5—00

పనులు చేయవలసిన వివిధపోలులు, సామగ్రి సరఫరాచేయవలసిన (పైన నం.1) పోలులు గోర్‌ఖపూరి, వాతర్, కరాడ్, పైలవాడి, మీరజ, కుర్దు, బెల్గాం, లోండా, కాజల్—రాక్, హుబ్లీ, ధార్వార్, పుల్బ్లి, గదగ్, హోర్—ఆలూరు, భగల్‌కోట, బిజాపూర్, హోట్టి, హోస్పేట, వోబలాపురం, బల్లారి, ద్రోణాచలం, యశ్వంతనగర్ సెక్షనులు.

రాతి కంకర ప్రాపుచేసికుప్పలువేయవలసిన పోలులు (వ. నెం. 2) :—హుబ్లి, గదగ్, హోర్—ఆలూరు, భగల్‌కోట, బిజాపూరు, హోట్టి, హోస్పేట వోబలాపురం, బల్లారి, ద్రోణచలం, యశ్వంతనగర్ సెక్షనులు. టెండరు ఒకే టెండరుపారములో ఒకటిగాని అంతకు మించి పోలులకు కోట్ చేయవచ్చును.

టెండరు ఫారములు ఖరీదు (తిరిగి యివ్వరు) డివిజనల్ సేమాస్టర్, దక్షిణ మధ్యరైల్వే హుబ్లి లేక డ.మ. రైల్వే పీఠి ఏ స్టేషనుకు మాస్టరుకు గాని చెల్లించి పొందిన రసీదును టెండరు ఫారముల సరఫరాకై పంపే అభ్యర్థనకు తప్పక జతపర్చవలెను.

టెండరుఫారములు 16—5—68 మ. 3—00 గంటలవరకుమాత్రమేజారీచేయబడును. ధరావత్తు సొమ్ము 20—5—68 మ. 3—00 గంటలలోగా చెల్లించవలెను. నిర్ణీత ధరావతు లేకుండ దాఖలు చేయు టెండర్లు ఏ పరిస్థితులలో కూడా పరిశీలించక నిరాకరించబడును.

డివిజనల్ సూపరింటెండెంట్,

(పర్చ్.), దక్షిణ మధ్య రైల్వే, హుబ్లి.

పార్టీ ప్రయోజనాలకు అధికార దుర్వినియోగం

ఉత్తరప్రదేశ్‌లో కేంద్రం తీసుకున్న నిర్ణయంపై లోక్‌సభలో ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 : కేంద్ర ప్రభుత్వం, ఒక రాష్ట్రం తరువాత మరొక రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను పడగొడుతూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని "నాశనం చేస్తున్నదనీ" రాజ్యాంగం ఇచ్చిన అత్యుచ్చ అధికారాలను పార్టీ ప్రయోజనాల కోసం "దుర్వినియోగం" చేస్తున్నదనీ జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపాయ్ నేడు లోక్ సభలో దుయ్యబట్టారు.

ఉత్తర ప్రదేశ్ శాసన సభలో సంయుక్త విధాయక్ దళ్‌కు మెజారిటీ ఉన్నప్పటికీ, ఆ రాష్ట్రంలో శాసన సభను రద్దు చేసి, మధ్యంతరం ఎన్నికలు జరిపించాలని సిఫార్సు చేస్తూ గవర్నర్ అందజేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వం పరిశీలించకుండా, వివాదం తెప్పలూ ఆయన ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"దేశంలో ఒక సంవత్సరం నుంచి విచారదాయకమైన కథ నడుస్తోంది. రాష్ట్రపతి పాలన విధించబడిన పాలనగల రాష్ట్రం ఉత్తర ప్రదేశ్. స్వాతంత్ర్యం వచ్చింది లగాయతు ఇంత వరకూ రాజ్యాంగంలోని 359 వ అధికరణాన్ని పన్నెండుసార్లు వినియోగించుకున్నారు. ఇందులో రెండుసార్లు మాత్రమే అది కాంగ్రెస్‌కు [illegible] పరిణమించింది. మిగతా అన్ని [illegible]నూ, ప్రతిపక్షాలకు నష్టం కలిగించేవి జరిగింది. గత సంవత్సరం సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పటి నుంచి కాంగ్రెసు పార్టీ మహా ఆరాట పడిపోతోంది. ఎన్నికలలో తాను వోడిపోయిన రాష్ట్రాలలో ఏదో విధంగా తిరిగి అధికారంలోకి రావడానికి అది ప్రయత్నిస్తోంది." అని ఆయన వివరించారు.

ఉత్తర ప్రదేశ్‌లో పార్టీలు మారిన వారి పేర్లు బయట పెట్టాలని సంయుక్త విధాయక్ దళ్ చేసిన సూచనకు కాంగ్రెసు పార్టీ ఆక్షేపణ తెల్పడం "విచిత్రమైన విషయమే"ని శ్రీ వాజపాయ్ అన్నారు. "కొందరు శాసన సభ్యుల చేత బలవంతంగా సంతకాలు చేయించుకున్నారన్న విషయం తెలిసిందే కనుక కాంగ్రెసు అందుకు అంగీకరించలేదు. పార్టీల మార్పిడి రాజభవన్‌లో జరుగవలసిందేనా ? అది చాలా ప్రమాదకరమైన ఆచారం అవుతుంది. తన పార్టీని విడనాడాలని ఎవరైనా అనుకుంటే, ఆయనను ఆ పని బహిరంగంగా చేయనిచ్చి ప్రజలను ఎదుర్కోనివ్వాలి" అనికూడా ఆయనఅన్నారు.

ఒక పార్టీ "సుస్థిరమైన" ప్రభుత్వం ఏర్పాటు చేయగలదో లేదో నిర్ణయించేహక్కు గవర్నర్‌కు లేదని శ్రీ వాజపాయ్ అన్నారు. "మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఒక పార్టీని ఆహ్వానించే ముందు ఆ పార్టీకి మెజారిటీ ఉన్నదో లేదో చూడటమే డా. గోపాల రెడ్డి సహ గవర్నర్లందరూ రాజ్యాంగ రీత్యా చేయవలసిన పని. బక్క సభ్యుడు అధికంగా ఉన్నా మెజారిటీ ఉన్నట్టే. సుస్థిరత సమస్య ఆ తరువాత వస్తుంది' అని ఆయన వివరించారు.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ పార్టీ దృక్పథంతో వ్యవహరించారని ఆరోపిస్తూ, శ్రీ జశన్‌సింగ్ రాజీనామా చేసిన అనంతరం సంయుక్త విధాయక్ దళ్ నాయకుడుగా ఎన్నికైన వ్యక్తిని డా. రెడ్డి ఆహ్వానించి ఉండవలసిందని శ్రీ వాజపాయ్ అన్నారు.

శ్రీ ఎం. ఎ. ఖాన్ (కాంగ్రెసు—ఉత్తర ప్రదేశ్) ప్రసంగిస్తూ సంయుక్త విధాయక్ దళ్ అధికారంలో ఉన్నప్పుడు, దళ్‌లోని వివిధ పార్టీల సభ్యుల మధ్య అప్పుడప్పుడు వివాదం తెలుపుతూ ఆయన ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ సి. రామమూర్తి (ప్రజాసోషలిస్టు కమ్యూనిస్టు—మద్రాసు) ప్రసంగిస్తూ కాంగ్రెసు బలపరుస్తున్నవారు ఎవరో, విధాయక్‌దళ్‌ను బలపరుస్తున్నవారు ఎవరో గవర్నర్ ఎలా నిర్ణయించారో తెలుసుకోవడం కష్టతరమవుతున్నదన్నారు.

రాష్ట్రంలో ఎన్నికలు నవంబర్‌లో రావడం ఎంతో సమంజసంగా వుండగలదని అధిక సంఖ్యాక వర్గంవారు చెబుతున్నారు.

ఇతర రాజకీయ పక్షాలు కూడా, మధ్యంతర ఎన్నికలు త్వరగా జరగాలని కోరుతున్నప్పటికీ, జూన్‌లో ఎన్నికల నిర్వహణను వ్యతిరేకిస్తున్నారు.

నవంబర్‌లో రాబోయేటటువంటి జరుగు తాయనుకున రాష్ట్ర ఫిజబరిలోగా మధ్యంతర ఎన్నికలు జరుగక పోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. (యు.ఎన్.ఐ.)

సభలు - సమావేశాలు

అఖిలభారత సంగీతనాటక అకాడమి 'ఫెలోషిప్' పొంది, రాష్ట్రపతి ఆవార్డు బహూకరించబడిన శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మకు శ్రీ నటరాజకళాసమితి, విజయవాడ ఆధ్వర్యాన 21 వ తేదీ సాయంత్రం 6 గంటలకు వెంకటగిరిపాలెం గ్రంథాలయంలో సన్మానసభ జరుగుతుంది. సన్మానసభకు 'పద్మశ్రీ' స్థానం నరసింహారావు అధ్యక్షత వహిస్తారు.

యు.పి. మధ్యంతర ఎన్నికలు: రాష్ట్ర కాంగ్రెస్‌లో విభేదాలు

త్వరగా ఎన్నికలు జరపడానికి సంస్థలోని మెజారిటీ వర్గం వ్యతిరేకత

లక్నో, ఏప్రిల్ 19: ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసులోని ఒక వర్గం రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరగాలని ఆత్రతలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్‌వారిలో అధిక సంఖ్యాకులు దానికి వ్యతిరేకంగా వున్నట్లు, తెలుస్తున్నది.

వాతావరణం దృష్ట్యా జూన్‌లోరాష్ట్రంలో ఎన్నికలు జరపడం "ఆవరణ పాధ్యంవాదని" అధిక సంఖ్యాక వర్గం భావిస్తున్నది. ఇతర పక్షాలవల్ల, కాంగ్రెస్ ఎదుర్కొనవలసి వచ్చే సవాలు దృష్ట్యా, రాష్ట్ర కాంగ్రెస్‌ను పటిష్టం చేయకుండా ఎన్నికల్లో దిగడం ఆత్మహత్యా సదృశం కాగలదని కూడావారు అనుకుంటున్నారు.

ఎన్నికల్లో పోటీకి శక్తులను కూడ గట్టుకొనడానికి వ్యవధి అవసరంకావడం కూడా, మధ్యంతర ఎన్నికలకు వారి వ్యతిరేకతకు కారణాల్లో ఒకటి. అంతేకాక కాంగ్రెస్ విజయం సాధించాలంటే తీవ్రమైన ఎన్నికల ప్రచారోద్యమం కూడా అవసరం.

సభలు - సమావేశాలు

నేడు కచేరీ జరిపిన శ్రీ జనగామ ఆంజనేయులు వాయులీనం జరిపిన నిష్టల మీనాక్షి దేవి

దేశోద్ధారక వర్ధంతి సభలో నాదస్వరం కచేరీ జరిపిన సోమేశు వాద్యకులు శ్రీ షేక్ హుసేన్, శ్రీ లాల్‌సాహెబ్ (నాదస్వరం) శ్రీరాములు, శ్రీ పెంబులంగం (దప్పు)

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. చైత్ర బ. అష్టమి: 1968 సం. ఏప్రిల్ 20 శనివారం రవి: అస్తమ: స. 12.37, ఉ. 7.31, సూర్యాస్తం: స. 11.32 మొదలు 1.8 వరకు

1968 సం ఏప్రిల్ 21 ఆదివారం ఆది: నవమి: స. 12.11, శ్రవణ ఉ. 7.38, సూర్యాస్తం: స. 11.4 మొదలు 1.25 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర గుప్రియము తన మనంబునకగు ద
నోరులకు నవి సేయకునికి
సరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. చైత్ర బ. అష్టమి: శనివారం

స్థలనిర్ణయంపై సంక్షోభం

—:o:—

వియత్నాం వ్యవహారంపై మంతనాలు సాగించడానికి ఆమోదించడం ఒక ఎత్తూను, ఆ మంతనాలు ఎక్కడ జరపడం అన్నది తేలడం ఇంకో ఎత్తూను అయిపోయింది. ఈ స్థల నిర్ణయంపై జరుగుతున్న హంగామా చూస్తుంటే ఇది ఏదో కిత్తులు కొట్టుకుంటూ యుద్ధం చేస్తున్నట్లు తోచింది. అమెరికావారు కొన్ని రాజధానుల పేర్లుచెప్పి, ఆ రాజధానులలో దేనిలోనైనా మంతనాలు జరిపితే బాగుంటుంది అంటున్నారు. ఇప్పుడు అమెరికా విదేశాంగ కార్యదర్శి దాదాపు 15 నగరాల పేర్లు చెప్పి వానిలో ఎప్పుడైనా మంతనాలకు అమెరికా సిద్ధంగా ఉన్నదని విశదం చేశారు. సమితి కార్యదర్శి కూడా ఇటు అమెరికాకు, అటు ఉత్తరవియత్నాంకు కొన్ని స్థలాలపేర్లు చెప్పి, వానిలో ఏదైనా నాకరే మంతనాలకు రండి అని ఆ దేశాలను కోరినట్లు తెలుస్తున్నది. కాని ఉత్తర వియత్నాం మాత్రం రెండంటే రెండు పట్టణాలపేర్లు చెప్పి, ఆ పట్టణాలలో ఏదో ఒకదానిలో ఈ మంతనాలుజరగాలంటున్నది. ఆ రెండు పట్టణాలలో ఒకటి హార్బా, రెండవది నాంఛెన్. ఒకటి పోలండ్ రాజధాని, రెండవది కంబోడియా రాజధాని.

ఈ రెండు దేశాలు న్నూ అమెరికాకు అంగీకారయోగ్యాలు కావడంలేదు. అమెరికా సూచించిన స్థలాలు ఉత్తర వియత్నాంకు అంగీకారయోగ్యాలు కావడంలేదు. ఈ అనంగీకార స్థితిలోనుంచి ఉభయుపక్షాలు విచిత్రమైన ప్రచారాలు ప్రారంభంచేసికొని సాగిస్తున్నాయి. నిజం ఆలోచిస్తే, ఈ సమావేశ స్థలాలను సూచించడంలో అమెరికా అంతటి హృదయ వైశాల్యాన్ని, స్థల వైవిధ్యాన్ని ఉత్తర వియత్నాం ప్రదర్శించడమే లేదని చెప్పవలసిఉంది. ఉత్తర వియత్నాం రెండు స్థలాలకే బిగించుకు కూర్చుంటున్నది. అందులో ఒకటి కమ్యూనిస్టు రాజ్యం రాజధాని, రెండవది అమెరికా విషయంలో తటస్థ పద్ధతి కలదిగాని, కమ్యూనికేషన్స్ సౌకర్యాలు బాగా ఉన్నదికాని కాదు. అందువల్ల ఇప్పుడు ఉత్తర వియత్నాం పిడి పద్ధతిలో వ్యవహరిస్తున్నట్లు చెప్పవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది.

ఒక జటిలమైన సమస్యను గురించి మంతనాలు ప్రారంభం కావడమును, కొనసాగడమును అతి క్లిష్టమైన పనులు కష్టసిద్ధమౌతూ జరిగే విషయం—ఇందులో ఎన్నో నట్టిపులు, ఎన్నో ఎత్తులు ఉంటాయి. కాని ఇప్పటి పిక్క విషయాన్ని గమనించవలసిఉంది. ఇప్పుడు అమెరికా, ఉత్తర వియత్నాంల మధ్య ప్రాథమికమైన ఈ మంతనాలు ప్రారంభం అయ్యేదాకా వియత్నాంలో యుద్ధంగాని, ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబింగ్ పూర్తిగాగాని ఆగవు. యుద్ధము, దాడి అనగానే అనేక సష్టాలు సంభవం అవుతూ ఉంటాయి. మంతనాలు జరుపుకొనడం మంచిదని, ఒకసారి అంగీకరించిన తర్వాతి ఆ మంతనాలు జరగవలసిందోటును నిర్లక్ష్యించుకోవడం అన్నది పిడివాదాలతో సడ్డప్పుడు ఇంచుకు సంబంధించిన ఉభయ వర్గాలు, ఈ ఆలస్యానికి ఈ విపరీతమైన పరిస్థితికి బాధ్యతి వహించవలసి ఉంటుంది. ముఖ్యంగా ఈ బాధ్యతి ఉత్తర వియత్నాంపై అధికంగా ఉన్నట్లు తోస్తుంది.

వియత్నాంలో యుద్ధం నిలుపుదల, అచ్చట శాంతి సాధనమే ముఖ్యమైన విషయాలైనట్లయితే, నట్టుపదలలకు పోకుండా ఉభయులకు అంగీకారమైన స్థలం ఏదో తెల్పుకొని, అచ్చట త్వరితి గతిని ప్రాథమిక చర్చలకు దిగడం వ్యవహారపద్ధతి. అట్లాగాక స్థలం విషయంలో తగాదాలుపడుతూ ఉండటం యుద్ధనీతిలో ఒక భాగం. శాంతి పద్ధతి కాదు.

ఈ రెండు రాజ్యాలలో ఉత్తర వియత్నాం మొదట్లో "నాంఛెన్"లో గాని, లేకపోతే ఉభయ దేశాలకు అంగీకారయోగ్యమైన ఇంకో చోటగాని ఈ మంతనాలు ప్రారంభం కావడం తెలుస్తుని సూచించి ఉంటుంది. ఇప్పుడు జరిగితే నాంఛెన్లో, లేకపోతే నార్వాలో జరగాలని, ఇంకోచోట తనకు ఇష్టంకాదనే ధోరణిని ప్రదర్శిస్తున్నది. అంతేగాక ఈ రెండు స్థలాలలో దేనినో ఒకదానిని ఆమోదించడానికి అమెరికా నిరాకరించడం "మోసం" అని ఇంకా ఏమో అని ప్రచారం సాగిస్తున్నది. ఉత్తర వియత్నాం మొదటి సూదంకు, ఇప్పటి ఈ పిడివాదానికి ఏమన్నా సంబంధం ఉన్నదా? అమెరికా ఏమో ఉభయులకు అంగీకారయోగ్యమైన స్థలం అయితే బాగుంటుందని అంటూ ఉంటే, ఉత్తర వియత్నాం ఇట్లా ఇప్పుడు ఈ రకంగా పిడివాదానికి, అపప్రచారానికి దిగడం దేనికి? వియత్నాంలో యుద్ధం అంతంకావడం ఆ దేశానికి ఇష్టంలేదా? చైనా అంతర్యుద్ధం నాటినుంచి కిమ్యూనిస్టులు వేస్తూ వస్తున్న ఎత్తులను చూస్తూ ఉంటే, వారికి మంతనాలకు మంతనాలను, యుద్ధానికి యుద్ధాన్ని యుగపత్తుగా కొనసాగిస్తూ ఉండటం పద్ధతి అయినట్లు గోచరిస్తున్నది. ఇండో-చైనా యుద్ధంలోకూడా కమ్యూనిస్టులు ఈ రకమైన ఎత్తులనే అనుసరించారు. ఇప్పుడు ఈ మంతనాలకు దిగితే, ఆ ఎత్తు నాగిరాదన్న భయం ఏమన్నా కమ్యూనిస్టులకు పట్టుకొన్నదా? లేక కమ్యూనిస్టు రాజ్యాలకు ముఖ్యంగా రష్యా, చైనాలకు ఉన్న తగాదాల దృష్ట్యా ఇవి ఇట్లా కొనసాగుతున్నదా? చెప్పలేము.

ఏమైనా ఈ వ్యవహారంలో కమ్యూనిస్టుల పద్ధతి సరసంగా లేదు. ఇందువల్ల వారికి ప్రచారరీత్యా కూడా వచ్చేది ఏమీ రనిపించదు. దక్షిణ వియత్నాంలో రోత్తి దండయాత్రను చేపట్టినా ప్రారంభం చేద్దామన్న ఆలోచనతో ఇటువంటి "పిడి ఎత్తులకు" దిగుతూఉంటే, ఈ ఎత్తు ఏని చేస్తుందని అనుకోవాలికి కూడా ఆస్కారం కనిపించడం లేదు. ఫెట్ విజ్ఞంభణంవల్ల ఉత్తర వియత్నాంకు కలిగిన లాభం ఏమీ ఉన్నట్లు చెప్పలేము. సైగా అమెరికా ఈ వియత్నాం వ్యవహారాన్ని ఒకవంక రాజకీయ స్థాయిలోను, ఇంకోకవంక సైనిక స్థాయిలోగూడా విదక్షణ చేస్తున్నది. "ఇదంశాంతి, ఇదం యుద్ధం"అన్న ఎత్తుగడను అనుసరిస్తున్నది. ఇవి కమ్యూనిస్టుల ఎత్తుగడలకు ప్రాణాంతకంగా తయారైంది. ఈ పరిస్థితిలో శాంతి చర్చలకు, అవి ప్రాథమికమైనవే అయినా ఒప్పుకోవడికి తప్పనిస్థితి ఉత్తర వియత్నాంకు ఏర్పడటంతో పరిస్థితిలో మార్పు వచ్చింది. యుద్ధం జోరున జరుగుతూ ఉన్నప్పుడు అనభిజ్ఞలోకం వల్ల ఉత్తర వియత్నాం సాధించుతూవచ్చిన సానుభూతి ఇప్పుడు ఆ దేశంవల్ల ఆ అనభిజ్ఞలోకంలో కూడా తగ్గుతున్నది. స్థల నిర్ణయం విషయంలోపిడివాదానికి దిగడం ఈ పరిస్థితిలో ఉత్తర వియత్నాంకుగాని, ఆ దేశాన్ని బలపరుస్తున్న దేశాలకుగాని ఎంతమాత్రం అనుకూలమైన ఎత్తుగా విచక్షణగల వారికి కనిపించడంలేదు. ఈ విధేచన హానోయికి, ఇతర కమ్యూనిస్టు రాజ్యాలకు కలిగినప్పుడు స్థల నిర్ణయం విషయంలో తగాదాలేని ప్రాథమిక చర్చలకు, వియత్నాంలో శాంతికి మార్గం ఏర్పడుతుంది.



కొత్త దిగుమతి విధానం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన దిగుమతి విధానాన్ని ఈ మధ్యే ప్రకటించారు. లోగడ తీసుకున్న ఈ మాదిరి విధాన నిర్ణయాలన్నిటికన్నా ఇది సాపాపేత మైనదని చెప్పుకోవాలి.

ఇంత వరకు దిగుమతి విధానంపై వచ్చిన ప్రకటనలలో ఒక లక్షణం కనబడుతుండేది. వాటిలో సధిగా కొంత వరకు తాత్కాలికమైన ధోరణిని ప్రదర్శిస్తూ ఉండేవారు. ఇదివరలో ప్రత్యేక దిగుమతులు, ఎగుమతుల జాబితాల్లోని వస్తువులు, వాటికి కేటాయింపబడిన మొత్తాలను సూచ్యాసరి స్తూండేవారు. ఇది బాధాకరమైన అనుభవంగా కనబడుతుండేది.

ఇటీవలి ప్రకటనను జారీ చేసే ముందు వాణిజ్య మంత్రిత్వ శాఖవారు 1967వ సంవత్సరం మొదటి ఏడుమాసాలలో జరిపిన ఎగుమతులను తలచుకుని ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. 1967 అక్టోబరు ఆఖరు వరకు, అంతకు ముందు ఏడాది అదే వ్యవధిలోని ఎగుమతుల కన్నా రు. 27 కోట్లు అధికంగా ఎగుమతులు చేశారు. వాణిజ్య మంత్రిత్వ శాఖ వారు ఈ అభివృద్ధిని చూసి పొంగిపోయారంటే అది సబబే.

ఇదిలా ఉండగా ఎగుమతుల వల్ల ఎక్కువ డబ్బు వచ్చినంత మాత్రాన శ్రీ దినేశ్‌సింగ్ దిగుమతి దార్ల విషయంలో మరీ ఉదారంగా ప్రవర్తించవలసి ఎక్కువదా లేదు. అదీ కాకుండా విదేశ వ్యాపారంలో మన పద్ధతులు కొన్ని అధ్వాన్నంగా ఉంటూ వస్తున్నవి. దానికి రోడు ప్రకటనలోని కొన్ని ప్రత్యేకాంశాలు సంబంధించిన దారిన రిజర్వు బ్యాంకు లక్షలు తరిగి పోతున్నాయి. ఎగుమతులు పెరిగాయన్న శుభవార్త వచ్చిన సమయంలోనే విదేశీ మారకద్రవ్యం తరిగి పోతున్న చెడ్డ వార్త కూడా వచ్చింది. అందువల్ల వాణిజ్యమంత్రిత్వ శాఖవారు ఎగుమతులకు గట్టి ప్రోత్సాహాలను కల్పించాల్సి వచ్చింది. ఒక్క ప్రోత్సాహాలు మట్టుకే ఆశించిన ఫలితాలను తీసుకు రాలేని సందర్భాలలో ప్రోత్సాహాలకు తప్పనిసరి షరతులను జత చేయాల్సి వచ్చింది. ఇదే క్వారట్, కర్ర (క్వారట్ అండ్ స్టిక్) విధానంగా వాడుకలోకి వచ్చింది.

రెడ్‌బుక్‌ను నిశితంగా పరిశీలిస్తే క్వారట్‌లో రసం మరీ ఎక్కువగా ఉన్నట్టు అనిపిస్తుంది. కర్ర గట్టిదనం, దాని ఫలితం గురించి బాగా అనుమానం వేస్తుంది.

స్వదేశంలోని ఉత్పత్తిని గురించి మంచిగా చెప్పుకోవాల్సి వస్తే ఒక విషయాన్ని చెప్పుకోవాలి. దిగుమతి వస్తువుల జాబితా నుండి దాదాపు 260 వస్తువులను తొలగించారు. ఇది హర్షించదగిన విషయం. ఎందుకంటే, స్వదేశంలోని ప్రత్యామ్నాయ వస్తువు మన్నికలో కాని పని చేయుటంలో కాని నాసిగా ఉన్నదనే కారణంతో దిగుమతులు చేసుకోనిస్తే స్వదేశీ పరిశ్రమ ఎన్నడూ పైకిరాదు. దీనితో దిగుమతి జాబితాలో 197 వస్తువులు మిగిలాయి. వాడకందార్లు వచ్చే ఆరు నెలల్లోగా పరిమితమైన ప్రాతిపదికపై నాటిని దిగుమతి చేసుకునే అవకాశం పెట్టుకోవచ్చును. దిగుమతి కోటాలు ప్రత్యేకంగా తగ్గించబడిన వస్తువులలో మందులు ముడిఫిల్ములు, మోటారు విడిభాగాలు, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ అనుబంధ వస్తువులు, విద్యుచ్ఛక్తితో నడుపబడే రోడ్డు రోలర్ల విడిభాగాలు ఉన్నాయి. ఈ వస్తువులకు సంబంధించినంత వరకు భారతదేశంలోని పరిశ్రమలు ఎంతో బాగా నని చెప్తున్నాయి. అందువల్ల ఇటువంటి వస్తువుల యొక్క దిగుమతి కోటాను తగ్గిస్తే రెండు ప్రయోజనాలు ఒనగూడుతాయి. ఒకటి విదేశీద్రవ్యం పొదుపు అవుతుంది. రెండవది స్వదేశీ ఉత్పత్తికి ప్రోత్సాహం లభిస్తుంది.

కాని కొత్త విధానంలో కనబడుతున్న వివేకం ఇంచుమించు ఇక్కడితో ఆఖరైపోతున్నది. ప్రభుత్వ విధానంలోని అసక్తి దార్లు, సాంకేతికాభివృద్ధి డైరెక్టర్ జనరల్ (డి. జి. టి. డి.) ద్వారా తమ వస్తువులను అమ్మజూపాలి.

ఆధునిక యంత్రభాగాలను ఎంత తొందరగా పరిశీలిస్తారో, ఆయన ఇటో, అటో ఒక నిర్ణయం తీసుకునే వరికి ఉత్పత్తి ఎంతకాలం వెనక్కి వెళ్తుందో ఇంకా తెలియదు. కాని ప్రభుత్వ డిపార్టుమెంటులు ఏ విధంగా పని చేస్తాయో మనకు తెలుసు. ఆ అనుభవాన్నిబట్టి చూస్తే డైరెక్టర్ జనరల్ ఈ విషయంలో చురుకుగా వ్యవహరిస్తారన్న నమ్మకం కలగటం లేదు.

దిగుమతి విధానంలో అన్నిటికన్నా అశ్చర్యాన్ని కలిగించే అంశం ఒకటి ఉన్నది. ఇది బహుశా అన్నిటికన్నా అవాంఛనీయమైన అంశం కావచ్చును. అదేమిటంటే ప్రభుత్వ వ్యాపార సంస్థ (స్టేట్ ట్రేడింగ్ కార్పరేషన్—సాధి అక్షరాలలో ఎస్. టి. సి.) కుయిప్పిన అదికారాలు. వాణిజ్యమంత్రి ఎస్. టి. సి. నిర్వహణగురించి పర్యాప్తం అయించవానికి ఒక పంక అంగీకరిస్తూనే వేరొకవంక మరో మూడు వస్తువుల దిగుమతి వ్యవహారాన్ని ఆ సంస్థకు అప్పచెప్పారు. ఎస్. టి. సి. కి. ఆయన ఇదివరలో కన్నా పెద్ద భూమికను యివ్వటం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఆ మూడు వస్తువులు సర్లెట్ ఆఫ్ సాటూష్, సోడియం నైట్రేట్, నుడి ఫిల్ములు. ఇటీవలి సప్లయ్ మార్గాలకు అవరోధం ఏర్పడటంతో అనధికార విపణులలో ముడిఫిల్ము ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఫిల్ములకు సంబంధించిన వారిని ఈ జ్ఞాపకాలు ఇంకా వెన్నాడుతున్నాయి. ప్రభుత్వం యొక్క నోటిఫికేషన్ వారిని మరల భీతావహులను చేస్తుంది.

గంధకం, నూలు దిగుమతులలో ఎస్. టి. సి. వ్యవహరించిన తీరు ఇప్పటికే ఎంతో అసంతృప్తిని కలిగించింది. దానికితోడు ఒక సంస్థపై దర్యాప్తు జరపించటానికి ఏ క్షణాలో బయలుకుంటారో,ఆ క్షణంనుండి ఆ సంస్థతప్పు లేదని తేలేంతవరకు ఆ సంస్థ నిర్వహణను చిన్నగా భావించరు. అందువల్ల పర్యాప్తుల్లో ఉన్న సంస్థ నిర్వహణలో యథాస్థితి ఉండటం ప్రజాస్వామ్యంలో సంప్రదాయం. కాని శ్రీ దినేశ్‌సింగ్ ఈ మంచి సంప్రదాయాన్ని త్రోసివుచ్చారు. ఈ పనికి పాల్పడి ఆయన ప్రభుత్వం ఏ పనిచేసినా తప్పులు పట్టాలని చూసేవారికి మరో అవకాశాన్ని కలిగించారు.

మొత్తం మీద కొత్త విధానంవల్ల ఎక్కువ విదేశీద్రవ్యం బైటికి పోతుందని, దానికి సంబంధపడినట్టుగా దేశానికి విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టడం జరగదని భయపడుతున్నారు. ఈఉద్దేశాన్ని ఉత్పత్తి భయం క్రింద కొట్టిపారేసినా దిగుమతి వస్తువులకు బదులు ప్రత్యామ్నాయ వస్తువులను ఉత్పత్తి చేయటం, ఎగుమతులను పెంచటం అనే మన జంట లక్ష్యాలను కొత్త విధానం తీర్చగలదన్న నమ్మకం లేదు.

శ్రీ ఎం. ఎస్. దాబ్కే

ఉదయం చిత్రంగా ఉన్నది. క్రింద రేడు ఈ పరిశ్రమ యొక్క మొత్తం ఉత్పత్తి. సుమారు రు. 150 కోట్లు, ఎగుమతులు రమారమి రు. 3 కోట్లు. కొత్తవిధానం లాలూకు ప్రకటన ప్రకారం ఈ పరిశ్రమ ఎగుమతుల ద్వారా దరిదాపు రు. 8 కోట్లను సంపాదించాల్సి వున్నది. ఈ లక్ష్యాన్ని సాధించలేకపోతే ఆ పరిశ్రమకు ఎంతో అవసరమైన ప్రాసెసింగ్ యంత్రాలు, ప్రాణాలను కాపాడే మందులకు— కావలసిన ముడివస్తువులు లేకుండా చేస్తారా? అలాచేసే పక్షంలో ఆ పని ప్రజాశ్రేయస్సాన్ని పెంపొందించాలనే మన సామూహిక లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందా?

దీని బదులు బాగా ఎగుమతి చేయగలశక్తి ఉన్న పరిశ్రమలను జాగ్రత్తగా ఎన్నుకుని వుంటే ప్రభుత్వం వాటి ఉత్పత్తిలో నూటికి సుమారు ఇరవైవంతులకు సమానమైన ఎగుమతి లక్ష్యాలను సైతం విధించగలిగి వుండేది.

తర్వాత, ప్రాధాన్యం యివ్వబడిన నలభై తొమ్మిది పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమలకు ప్రత్యేకమైన స్థానం యిచ్చినట్లు కనిపిస్తున్నది. ఈ పరిశ్రమలు చేయాల్సిన ఎగుమతులను గురించి కొత్త విధానం ఏమీ మాట్లాడకుండా పూరుకున్నది. ఈ మనవం యొక్క అర్థం ఈ పరిశ్రమలు ఇష్టపెతే ఎగుమతులు చేయవచ్చును లేకపోతే లేదు అని కావచ్చును. ఆ స్థితిలో ఈ పరిశ్రమలు అసలు ఎగుమతుల జోలికే వెళ్ళవు. కారణంఏమిటంటే స్వదేశీ విపణిలో నాణ్యత, ధరల విషయంలో పోటీ లేదు. రక్షణ ఉన్నది.

కొత్త విధానంలోని మరో అంశం కూడా ఆశించిన ఫలితాన్ని తీసుకు రాకపోవచ్చును. ఏడున్నర లక్షలరూపాయల పై చిలుకు ఖరీదు వున్న కర్మాగారం, పరికరాలను దిగుమతి చేసుకోవాలనుకునే పరిశ్రమ దిగుమతి లైసెన్సుకు దరఖాస్తు పెట్టుకునేముందు పరికరాలలో ప్రకటన లుండాలని షరతు పెట్టారు. పోటీ వస్తువులు లేక ప్రత్యామ్నాయ వస్తువుల దిగుమతులకు అనుమతి యిచ్చేలోగా స్వదేశీ వస్తువులకు అవకాశం యివ్వటానికి దీనిని ఉద్దేశించినట్టు కనబడుతున్నది.

ఇటువంటి ప్రకటన రాగానే ఆ మాదిరి వస్తువులను ఉత్పత్తి చేసే స్వదేశీ ఉత్పత్తిదార్లు, సాంకేతికాభివృద్ధి డైరెక్టర్ జనరల్ (డి. జి. టి. డి.) ద్వారా తమ వస్తువులను అమ్మజూపాలి.

ఆధునిక యంత్రభాగాలను ఎంత తొందరగా పరిశీలిస్తారో, ఆయన ఇటో, అటో ఒక నిర్ణయం తీసుకునే వరికి ఉత్పత్తి ఎంతకాలం వెనక్కి వెళ్తుందో ఇంకా తెలియదు. కాని ప్రభుత్వ డిపార్టుమెంటులు ఏ విధంగా పని చేస్తాయో మనకు తెలుసు. ఆ అనుభవాన్నిబట్టి చూస్తే డైరెక్టర్ జనరల్ ఈ విషయంలో చురుకుగా వ్యవహరిస్తారన్న నమ్మకం కలగటం లేదు.

దిగుమతి విధానంలో అన్నిటికన్నా అశ్చర్యాన్ని కలిగించే అంశం ఒకటి ఉన్నది. ఇది బహుశా అన్నిటికన్నా అవాంఛనీయమైన అంశం కావచ్చును. అదేమిటంటే ప్రభుత్వ వ్యాపార సంస్థ (స్టేట్ ట్రేడింగ్ కార్పరేషన్—సాధి అక్షరాలలో ఎస్. టి. సి.) కుయిప్పిన అదికారాలు. వాణిజ్యమంత్రి ఎస్. టి. సి. నిర్వహణగురించి పర్యాప్తం అయించవానికి ఒక పంక అంగీకరిస్తూనే వేరొకవంక మరో మూడు వస్తువుల దిగుమతి వ్యవహారాన్ని ఆ సంస్థకు అప్పచెప్పారు. ఎస్. టి. సి. కి. ఆయన ఇదివరలో కన్నా పెద్ద భూమికను యివ్వటం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఆ మూడు వస్తువులు సర్లెట్ ఆఫ్ సాటూష్, సోడియం నైట్రేట్, నుడి ఫిల్ములు. ఇటీవలి సప్లయ్ మార్గాలకు అవరోధం ఏర్పడటంతో అనధికార విపణులలో ముడిఫిల్ము ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఫిల్ములకు సంబంధించిన వారిని ఈ జ్ఞాపకాలు ఇంకా వెన్నాడుతున్నాయి. ప్రభుత్వం యొక్క నోటిఫికేషన్ వారిని మరల భీతావహులను చేస్తుంది.

గంధకం, నూలు దిగుమతులలో ఎస్. టి. సి. వ్యవహరించిన తీరు ఇప్పటికే ఎంతో అసంతృప్తిని కలిగించింది. దానికితోడు ఒక సంస్థపై దర్యాప్తు జరపించటానికి ఏ క్షణాలో బయలుకుంటారో,ఆ క్షణంనుండి ఆ సంస్థతప్పు లేదని తేలేంతవరకు ఆ సంస్థ నిర్వహణను చిన్నగా భావించరు. అందువల్ల పర్యాప్తుల్లో ఉన్న సంస్థ నిర్వహణలో యథాస్థితి ఉండటం ప్రజాస్వామ్యంలో సంప్రదాయం. కాని శ్రీ దినేశ్‌సింగ్ ఈ మంచి సంప్రదాయాన్ని త్రోసివుచ్చారు. ఈ పనికి పాల్పడి ఆయన ప్రభుత్వం ఏ పనిచేసినా తప్పులు పట్టాలని చూసేవారికి మరో అవకాశాన్ని కలిగించారు.

మొత్తం మీద కొత్త విధానంవల్ల ఎక్కువ విదేశీద్రవ్యం బైటికి పోతుందని, దానికి సంబంధపడినట్టుగా దేశానికి విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టడం జరగదని భయపడుతున్నారు. ఈఉద్దేశాన్ని ఉత్పత్తి భయం క్రింద కొట్టిపారేసినా దిగుమతి వస్తువులకు బదులు ప్రత్యామ్నాయ వస్తువులను ఉత్పత్తి చేయటం, ఎగుమతులను పెంచటం అనే మన జంట లక్ష్యాలను కొత్త విధానం తీర్చగలదన్న నమ్మకం లేదు.

దినఫలం

నూతన వ్యవహారాలు: ఏప్రిల్ 20 శనివారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 21 ఆదివారం మధ్యాహ్నం 12—11 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. ప్రయాణాలకు: ఏప్రిల్ 20 శనివారం తిథిమంచిదికాదు. ఉదయం 7—31 వరకు నక్షత్రం సామాన్యం (రాక్షసయోగం మంచిది. కాదు) తరువాత మంచిది (స్థిరయోగం సామాన్యం) 21 ఆదివారం మధ్యాహ్నం 12—11 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది నక్షత్రం మంచిది (ఉదయం 7—38 వరకు గదాయోగం మంచిదికాదు. తరువాత మాతంగ యోగం మంచిది)(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మ దినఫలం: ఏప్రిల్ 20 ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమమీద నెరవేరుతాయి. కొన్ని వ్యవహారాల్లో కార్యసాధనకోసం మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించవలసి వస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. ఉద్యోగంలో మీకు ముందు ఉన్న యోగించగల మార్గాలు వస్తాయి. సాంఘిక వ్యవహారాల్లో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉన్నాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

20_4_1968 శనివారం
శక సం. 1890 చైత్ర మాసం 31

మేషం

వ్యాపారంలో ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు. అశ్విని నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృషభం

ఇదివరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన చికాకులు తొలగి పోతాయి. దావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. రోహిణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో ఎవరినీ విశ్వసించగా నమ్మడం తగదు. ప్రయాణాలు వాయిదా పడతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల మున్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. దావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. ఇతరుల మీద ఆధారపడి ఏ వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది. పుబ్బా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య

వృత్తిలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. హస్త నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

తుల

వ్యాపారం భారీ యెత్తున చేయడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరుతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. విశాఖానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అనుకూల వార్తలను వింటారు. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఆటంకాలు లేకుండా నెరవేరుతాయి. దావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. మూలా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మకరం

వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. శ్రవణ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు ఏర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. అధిక వ్యయం జరుగుతుంది. పూర్వాభాద్ర నక్షత్రజాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడటం చాలా అవసరం.

మీనం

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నేత్రానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. రేవతీ నక్షత్రజాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—మహేష్

లేఖలు

6 వ తరగతి ప్రవేశ పరీక్షలో హిందీ

అర్యా!

రాబోవు విద్య సంవత్సరం అనగా జూన్ నెలలో హైస్కూలు ప్రాథమిక విద్యార్థులు 6 వ తరగతిలో చేరుటకు ప్రవేశ పరీక్షలు జరుగును. 5 వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, సోషల్‌స్టడీసు, సైన్సు, లెక్కలు గాక, ఉపరి హిందీని కూడా ప్రవేశపెట్టారు. 10, 11 సంవత్సరములు వయస్సు గల బాల బాలికలకు ఈ సిలబస్సే తలకుమించిన బరువైతే, దీనికి తోడు మూలిగే నక్కపై తాటికాయపడిన చందముగా ఉపరి హిందీనికూడా చేర్చారు. ఈ పాట్య పుస్తకములలోనే విద్యార్థులు సతమతమవుతున్నారు.

ఈ హిందీ ప్రత్యేక భాషకు పసి వయస్సు లేత మనస్సు గల బాలబాలికులు నేర్చుకొనుటకు చాలా కష్టతరమైనది యున్నది.

గాన 6 వ తరగతి ప్రవేశ పరీక్షలలో హిందీ పరీక్షను మినహాయించి, ఆయా విద్యార్థులకు మేలు చేకూర్చవలసినదిగా ప్రభుత్వమునకు, విద్యామంత్రికి, విద్యాధికారులకు మనవి చేయుచున్నాను.

(విజయవాడ) యద్దనపూడి లక్ష్మీ

విదేశాలనుంచి పార్టీలకు డబ్బు

అక్రమం కాకపోతే చర్య అసాధ్యం : లోక్‌సభలో వై. బి. చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

వార్తాపత్రికల ద్వారా రాజకీయపక్షాలకు విదేశాల నుంచి డబ్బు అందుతున్నదన్న ఆరోపణ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల కాలంలో తిరిగి ప్రస్తావితమైంది. జకీయాంగం మంత్రి శ్రీ చవాన్ పెక్కు ప్రశ్నలకు జవాబిస్తూ, ఈ విషయమై తమ కెట్టి ఏమాచారమూ అందలేదనీ, 'చట్టాన్ని ఉల్లంఘించడం' జరిగితే తప్ప తాను ఏర్యాప్తు కూడా జరపించ జాలమనీ, తెలియజేశారు.

కమ్యూనిస్టు భావాలు కల పత్రికలలో పత్రికల రూపంలో కమ్యూనిస్టు దేశాల నుంచి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు డబ్బు అందుతున్నదని జనసంఘం, స్వతంత్ర పార్టీల సభ్యులు ఆరోపించారు.

శ్రీ చవాన్ (శ్రీ బి. ఎస్. చౌహాన్ ప్రశ్నకు సమాధానమిస్తూ, కమ్యూనిస్టు దేశాలతో రాజకీయ సంబంధాలు గల సంస్థలు, విదేశీ రాయబార కార్యాలయాలు యిచ్చే ప్రకటనలు రాజకీయ పక్షాలకు ఉద్దేశించబడినవన్న సభ్యుని అభిప్రాయంపై తాము అభిప్రాయం చెప్పజాలమన్నారు.

కొందరు కాంగ్రెస్ వాదులు నడుపుతున్న పత్రికలు కమ్యూనిస్టు సంస్థలు, వాటి పేరిట సంస్థలు నెలకొల్పి చేసిన ప్రకటనల జాబితాను తాము సేకరిస్తున్నామని శ్రీ డి. సి. పాండేయా అన్నారు. దేశీయాంగమంత్రి ఈ విషయంలో ఏమి చేయదలుచుకున్నారనియన ప్రశ్నించారు.

శ్రీ చవాన్ : కొన్ని వార్తాపత్రికలు, కమ్యూనిస్టు దేశాల మంచేగాక, యితర దేశాల నుంచి కూడా ప్రకటనలు పొందుతున్న మాటవాస్తవమే. అయితే చట్టాన్ని ఉల్లంఘించడం జరిగితే తప్ప మేము దర్యాప్తు జరిపించలేము.

శ్రీ ఎస్. పి. జా ప్రశ్నకు దేశీయాంగ మంత్రి సమాధానమిస్తూ, కేరళలోని ఒక పత్రికకు సంస్థకు చైనా వర్గాల నుండి డబ్బు అందుతున్నట్టు తాము కూడా విన్నామనీ, అయితే వివరాలేమీ తమవద్ద లేవనీ తెలిపారు. ఈ విషయాన్ని ప్రెస్ కౌన్సిల్‌కు ఎందుకు

(మిగతా 3 వ పేజీలో)

ఉపముఖ్యమంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షతన ఏప్రిల్ 16 న జరిగిన తెలంగాణ ప్రాంతాల అభివృద్ధి సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

హైదరాబాద్ ఐ. ఎ. ఎఫ్. విమానం ధ్వంసం

హైదరాబాద్, ఏప్రిల్ 19—హైదరాబాద్ వైమానిక దళ అకాడమీకి చెందిన ఒక విమానం, నిన్న మామిడాపురం గ్రామం వద్ద ఒక కొండను ఢీకొని పూర్తిగా ధ్వంసమై పోయింది. విమానంలో వున్న పైలట్, శిక్షణ పొందుతున్న ఒక వ్యక్తి పారాచూట్‌ల సహాయంతో క్రిందకి దిగడం వల్ల చావు తప్పించుకోగలిగారు.

శిక్షణకోసం ఈ విమానం బయలుదేరింది. విమానం భోన్‌గిరికి 13 మైళ్ల దూరంలో వున్న గుండమల్ల గ్రామం చేరువన మబ్బులో చిక్కుపడిపోయింది. అక్కడనుంచి బయటపడడం సాధ్యం కాకపోగా, ప్రమాదాన్ని పూహించిన పైలట్, శిక్షణ పొందుతున్న వ్యక్తి పారాచూట్ల ద్వారా క్రిందికి దిగేశారు. విమానం చోకకుడు లేకుండానే మరోక 14 మైళ్ల ప్రయాణించి మామిడాపురంవద్ద కొండను ఢీ కొన్నది.

పోలీసులకు, వైమానిక దళాధికారులకు ఈ సంఘటన తెలియజేయబడింది.

మంతెన వెంకట్రాజు పృతికి మంత్రి వెనిగళ్ళ సంతాపం

హైదరాబాద్, ఏప్రిల్ 19 : వృద్ధ కాంగ్రెస్ నాయకుడు శ్రీ మంతెన వెంకట్రాజు అస్వస్థయినట్లు నేడు విద్యాసేధశాఖా మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరాజా తమ సంతాప, సానుభూతులను వెలిబుచ్చారు. ఆయన మరణవార్త తమకు అత్యంత విషాదాన్ని కలిగించిందన్నారు.

"1920 నుంచి 1947 వరకు గ్రామ గ్రామాన ఆంధ్రదేశంలో తిరిగి ప్రజానమ్మకాల పరిష్కారానికి కంకణం కట్టుకొని, మాపంటి యువకులను ప్రోత్సహించి నాయకులుగా జేసిన కీర్తి ప్రతిష్టలు వారికే దక్కుతాయని శ్రీ సత్యనారాయణరాజు చెప్పారు.

లింగంపల్లిలో విశ్వదాత శతజయంతి

నేడు బహిరంగ సభ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19 : దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి శతజయంత్యుత్సవాల సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ జ్యోతిర్వేదసంస్థ ఆధ్వర్యాన లింగంపల్లిలోని ఆయుర్వేద కళాశాలదగ్గర ఏప్రిల్ 20 శనివారం సాయంత్రం ఆరుగంటలకు బహిరంగసభ ఏర్పాటు చేయబడింది.

ఈ సమావేశానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ వెంకటేష్ విశ్వనాథం అధ్యక్షతవహిస్తారు. మంత్రులు శ్రీయుతులు రుద్రరాజు రామలింగరాజు, కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ దివాకరుని వెంకటసుబ్బారావు, శ్రీ పెమ్మరాజు వెంకట్రావు, శ్రీ తుర్రంకి వెంకట సుబ్బారావు, శ్రీ బిజ్జంపల్లి మాధవశర్మ, శ్రీ అనుమోలు రామనాథశాస్త్రి, శ్రీ వేదాల రామానుజస్వామి, శ్రీ పిఱపర్తి కృష్ణమూర్తిశాస్త్రి ప్రభృతులు ప్రసంగిస్తారు.

———:o:———

గోల్డ్‌బర్గ్ రాజీనామా అవకాశాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 28—సమితిలో అమెరికా శాశ్వత రాయబారి అయిన శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ త్వరలో రాజీనామా ఇవ్వగలరని వాషింగ్‌టన్ పోస్టు ప్రకటించింది.

అధ్యక్షులు జాన్సన్ తమ పదవి నిర్వహణ నుంచి తిరిగి రాగా గోల్డ్‌బర్గ్ రాజీనామా ప్రకటించగలరని ఈ పత్రిక ప్రకటించింది.

శ్రీ గోల్డ్‌బర్గ్ స్థానే ప్రస్తుతం అమెరికా రాజ్యాంగ సంస్థకు ప్రతినిధి గావున్న శ్రీ ఎమ్. జోసెఫ్ కాని, శ్రీ జోసెఫ్ సిస్కో కాని కాగలరని ఈ పత్రిక వ్రాసింది.

పంత సహకారం ప్రగతికి మూలం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 :

పంతం, భావాలకు సంబంధించిన సహకారం ఉంటేనే దేశం అభివృద్ధి చెందగలదని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

మైసూరు ప్రభుత్వం ప్రచురిస్తున్న 'తరతరాలుగా కర్నాటక దేశం' అన్న పుస్తకానికి ముందు మాట రాస్తూ, స్వల్పమైన విశ్వాసాలు భారత్ వంటి ప్రాథమిక విశ్వాసానికి ప్రతిబంధకాలు కాకుండా చూడడం అన్ని ప్రాంతాలలోను వున్న చిత్త శుద్ధి గల వారి బాధ్యత అని ఆమె చెప్పారు.

భాషా రాష్ట్రాలను విరసించి, అన్ని అవకతవకలకూ అదే కారణమని నిందించడం నేడొక ఆచారమై పోయిందనీ ప్రధాని అన్నారు. ప్రజాస్వామ్యంలో, ప్రజల రాజకీయాలు, ప్రభుత్వము వారి భాషలోనే నిర్వహించబడవలసివున్నదని, ప్రజల భాషలను ప్రయోగించడంవల్ల గాంధీజీ నాయకత్వాన జాతీయోద్యమం ప్రజల ఉద్యమమైందని ఆమె చెప్పారు.

స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాలను సాధించుకొనడంలో మనకు తోడ్పడినది వెడ్డది కానే కదని ప్రధాని పేర్కొన్నారు. భారత్‌వంటి పెద్ద దేశంలో ఐక్యతావాదిగా వుండే వైపు ధ్యానికి చాలినంత అవకాశం వుండాలన్నారు. భాషలు, మతాల తర్వాత అంతటి విశ్వాసాలను నిర్దేశిస్తవనీ, అందువల్ల వాటిని త్రోసి వేయడం పీయవడదనీ ఆమె చెప్పారు.

శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నాయకత్వాన ఒక మేధావుల బృందం సంకల్పించిన ఈ గ్రంథాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఇరాంటి పుస్తకాలు మన ప్రజల భావ సమైక్యతను పెంపొందిస్తాయని శ్రీమతి గాంధి అన్నారు.

———:o:———

దేశీయంగా భారీ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ

భోపాల్ సంస్థ ప్రగతి

భోపాల్, ఏప్రిల్ 18 : భోపాల్‌లోని ప్రభుత్వ సంస్థ అయిన భారీవిద్యుత్‌పరికరాల కర్మాగారంలో 220 కిలోవాట్ల తరగతికి చెందిన 50 వేల కిలోవాట్ల ట్రాన్స్‌ఫార్మర్‌ను విజయవంతంగా ఉత్పత్తిచేసి పరీక్షించడం జరిగిందని యిక్కడ ప్రకటించబడింది.

మూసివేత నిలుపబడిన తర్వాత 128టన్నుల బరువుండే ఈ ట్రాన్స్‌ఫార్మర్, మహారాష్ట్ర విద్యుత్‌బోర్డుకు చెందిన నాసిక్ విద్యుత్ కేంద్రంకోసం తయారు చేయబడిందని ఆ ప్రకటన తెలియజేసింది.

రాజస్థాన్ అణువిద్యుత్ కేంద్రంకోసం 2,50,000 కిలోవాట్ల ట్రాన్స్‌ఫార్మర్, మహారాష్ట్ర విద్యుత్ బోర్డు కోసం 1,25,000 కిలోవాట్ల ట్రాన్స్‌ఫార్మర్, గుజరాత్‌కోసం లక్షకిలోవాట్ల ట్రాన్స్‌ఫార్మర్ తయారీకృషి పురోగమిస్తున్నదని ఆ ప్రకటన పేర్కొంటోంది.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కాంగ్రెస్ కృషి

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, 19 :

పేద ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితాలు వారికి చేరేట్లుగా చూస్తూ, సామాన్య ప్రజకు కాంగ్రెస్ పార్టీ మరింత చేరువగావడం అత్యావసరమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆక్కడ కాంగ్రెస్ వాదులకు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

నిన్న గాంధి భవన్‌లో జరిగిన పి. సి. సి. సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

'కాంగ్రెస్ పార్టీ మా పార్టీ' అనే అభిప్రాయం ప్రతిసామాన్య కుటుంబీకునిలో పాదుకోవాలనే అభిలాషను వ్యక్తంచేస్తూ, ఈ మార్గంలో కృషి చేయడానికి, కాంగ్రెస్ వాదులకు అసంఖ్యాకమైన అవకాశాలు ఏర్పడుతున్నవని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

నాలుగో ప్రణాళికలో కాలువల అభివృద్ధిపైన నుమారు 90 కోట్ల రూపాయలు వెచ్చించాలని సంకల్పించామని ఆయన చెప్పారు. ఇందువల్ల రైతులకు నీటి పారుదల సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఆయన అన్నారు.

ఇటువంటి కార్యక్రమాలు, ఏవి ఎప్పుడు చేపట్టినా, కాంగ్రెస్ కార్యకర్తలు రైతుల వద్దకు వెళ్లి వాటిని గురించి చక్కగా బోధిస్తూ, వాటి ఫలితాలు చక్కదనంతో రైతులు నిజ బాధల నివారణకు ప్రయత్నించడం అవసరమని ఆయన చెప్పారు. ఇదే విధంగా భూమిశిస్తు విధానం విషయంలో గాని, పంచాయతీ రాజ్య కార్యక్రమాల విషయంలోగాని, కాంగ్రెస్‌వాదులు తమ పాత్రను నిర్వర్తించవలసిన అవసరం వున్నదన్నారు.

ప్రభుత్వ కార్యకలాపాలను గురించి ప్రజలకు, ప్రజల అభిలాషలను గూర్చి ప్రభుత్వానికి తెలియని పరిస్థితి దేశంలో కాంగ్రెస్‌కు ప్రజలకు మధ్య అగాధాన్ని సృష్టించిందని పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. సూర్యనారాయణ అన్నారు.

చదువులలో వున్న కాంగ్రెస్‌వాదులు, వారి విలాస జీవితాన్ని గూర్చి డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు విమర్శిస్తూ, వారు కాంగ్రెస్ కార్యకర్తలలో జేరినట్లు, కాంగ్రెస్ పట్ల గట్టి విశ్వాసాన్ని కలిగించడానికి బదులుగా వారు తమ స్వార్థప్రయోజనాలకోసం తమచుట్టూ తిరిగే ఎటువంటివాతావరణంసృష్టించడంకాంగ్రెస్‌ను దెబ్బ తీస్తున్నదన్నారు.

కార్యకర్తలకు తగిన ప్రోత్సాహం ఇవ్వడం అవసరమని శ్రీయుతులు కె. వి. రమణయ్య, ఎ. జోసెఫ్, శ్రీమతి కమల అన్నారు. సర్వోదయలో కమ్యూనిస్టుల ఆగడాలను అరికట్టడానికి కాంగ్రెస్ కార్యకర్తలకు బాగా ప్రోత్సాహం ఇవ్వమని శ్రీమతి కమల అర్థించారు. నాయకులు తమ జిల్లా పర్యటించాలని కోరారు.

తాలూకా, మండల కాంగ్రెస్ సంస్థలు అయా స్థాయిలలో పార్టీని పటిష్టం చేయడానికి చేసే సూచనలను ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరమని శ్రీ వేణుగోపాలరెడ్డి అన్నారు.

కాంగ్రెస్ వాదులు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని శ్రీ సి. పి. తిమ్మారెడ్డి, ఏజెన్సీ ప్రాంతంలో వ్యవహారాన్ని ప్రభుత్వం గమనించడంలేదని శ్రీ జగన్నాథం అన్నారు. రైతు సమస్యలను గూర్చి శ్రీ అల్లూరి బాపిరాజు పేర్కొన్నారు. శ్రీ ఏకాల శేషావతారం, శ్రీ సి. శంకరరావు, డాక్టర్ బి. వి. ఎల్. నారాయణ, శ్రీ తులసీదాస్ కూడా మాట్లాడారు.

ప్రభుత్వ కార్యకలాపాలను గురించి కాంగ్రెస్ కార్యకర్తలు తెలుసుకొనగలిగే ఒక ప్రత్యేక సౌకర్యం ఏర్పాటైనా అవసరమని శ్రీ మేడూరి నాగేశ్వరరావు అన్నారు.

———:o:———

విద్యార్థి కాంగ్రెస్ నిర్మాణానికి కృషి

కాకాని ఉద్బోధ

హైదరాబాద్, ఏప్రిల్ 18—కాంగ్రెస్ వాదులు నడుం బిగించి అరాచక శక్తులను తీవ్రంగా ప్రతిఘటించాలని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం నేడిక్కడ పి. సి. సి. సమావేశంలో ఉద్బోధించారు.

"రాష్ట్రంలో యువజన కాంగ్రెస్‌ను పటిష్టవంతం చేయవలసిన అవసరం వుంది. కాలేజీలలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరుపుట అవసరమని భావించి, కాంగ్రెస్ ఎన్నికలతోబాటు, యువజన కాంగ్రెస్ ఎన్నికలను కూడా నిర్వహించ సంకల్పించి, సభ్యత్వ ఫారాలను అప్పగించేయబడినవి. ఇరవై వేల మంది సభ్యులు సమావేశమైనారు. కాని యువజన కాంగ్రెస్ కేంద్ర సంఘం నియమావళి మనసరించి 1968 ఏప్రిల్‌లో జరగవలసిన ఎన్నికలను వాయిదా వేయవలసి వచ్చింది.

"విద్యార్థి లోకంలో ఏర్పడిన కల్లోల పరిస్థితివల్ల ఉద్భవించిన సమ్మెలు, వాటి మూలంగా సంభవించినజాతీయాస్తి నష్టములను, జాతీయ విద్రోహులు ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకుని అరాచక పరిస్థితులను కల్పించుటకు ప్రయత్నించడాన్ని, దృష్టిలో వుంచుకొని విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందించి వారు జాతీయ విద్రోహ శక్తులను అణచివేయడానికి ఉండడానికి విద్యార్థి కాంగ్రెస్‌ను నెలకొల్పుట అవసరమని భావించబడింది.

"ఈ సందర్భంలో ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతాలకు విద్యార్థి కాంగ్రెస్ సంఘాలను ఏర్పాటు చేయడమైంది. ఆంధ్రప్రదేశ్ అంతటా బలవత్తరమైన విద్యార్థి కాంగ్రెస్ నిర్మాణమునకు ఇంకనూ కృషి జరగవలసి వున్నది.

"కిసాన్, వ్యవసాయ కూలీ, మహిళా వగైరా శాఖలు జిల్లా స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేయడమైంది. గిరిజన కాంగ్రెస్ ఎంతో కృషి చేస్తున్నది. స్వాతంత్ర్య యోధుల చరిత్ర ప్రకటిస్తున్నాము. 71వ జాతీయ కాంగ్రెస్ మహాసభలు దిగ్విజయంగా జరుపుకొనుట మనకు గర్వకారణం. అందుకు తోడ్పడిన వారందరికీ అభినందనలు.

"ఒక్కొక్క సమితిలో వంద మందైనా కార్యకర్తలు వుండాలి. చిత్రాలలో ఏప్రిల్ 29 నుంచి వారం శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నాము. కాంగ్రెస్‌కు ఆంధ్రప్రదేశ్ బలమైన కోటకావాలి. వివాద రహితంగానే క్రింద సంఘాల ఎన్నికలు కూడా జరుపుకోవాలి. కాంగ్రెస్ పునరుజ్జీవనానికి కాంగ్రెస్ వారంతా తోడ్పడాలి." అని శ్రీ కాకాని చెప్పారు.

పార్వతీపురం తాలూకాలో మరి 19 మంది అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19—శ్రీకాకుళం జిల్లాలో పార్వతీపురం తాలూకాలోని దురుసోలా పరిసర గ్రామాలలో మంగళవారం నాడు పోలీసులు జరిపిన దాడిలో మరి 19 మందిని నిర్బంధంలోకి తీసుకున్నట్టు ఇక్కడకు అందిన అధికార వార్తవల్ల తెలుస్తున్నది.

గిరిజనుల అల్లర్లను పురస్కరించుకొని కొంత కాలంగా పోలీసులు ఏజన్సీ ప్రాంతంలో దాడులు చేస్తున్నారు. మంగళవారంనాడు జరిగిన దాడిలో పోలీసులు ఆరు తుపాకులు కూడా స్వాధీనం చేసుకున్నారని ఈ వార్త తెలుపుతున్నది.

జియో ఫిజిక్స్ పరిశోధనా సంస్థ

ఉస్మానియాలో

డి. ఎస్. రెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్, ఏప్రిల్ 19 : ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో భూభౌతిక శాస్త్రపరిశోధనాసంస్థకు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి నేడు శంకుస్థాపన చేశారు.

భారత్—సోవియట్ సహకారంతోనిర్మించబడే ఈ సంస్థ, జూన్‌లో పని ప్రారంభిస్తుంది. ఆరులక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న సంస్థ భవనం అప్పటికి పూర్తిఅవుతుంది. సోవియట్ యూనియన్ ఈ సంస్థకు 21 లక్షల రూపాయల విలువైన పరికరాలతోనవో మొత్తం 30 లక్షల రూపాయలపేరకువోయు అందజేస్తున్నది. భారతీయ భూభౌతిక శాస్త్రవేత్తలకు శిక్షణ యివ్వడానికి రష్యా తన నిపుణులను కూడా పంపుతుంది.

భూభౌతిక శాస్త్రపరిశోధనలోను, బోధనలోను అగ్రస్థాయి కేంద్రసంస్థగా యిది పని చేస్తుంది. దేశంలోని యితరాంటి యితర సంస్థలతోకలిసి యిది పనిచేస్తుంది.

విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం ఈ సంస్థకోసం 28 లక్షల రూపాయలు సమకూరుస్తుంది.

———:o:———

చిత్తూరు చెరకు రైతులపై కేసులు

ప్రభుత్వం ఉపసంహరించుకునే సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 19—చిత్తూరు చక్కెరమిల్లుకు చెరకును సప్లయి చేయనందుకుగాను చిత్తూరులో చెరకు రైతులపై విధించిన కేసులను ఉపసంహరించుకోవాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ఇక్కడ తెలియవచ్చింది.

రేపు ఇక్కడ సమావేశం కాబోతున్న రాష్ట్ర మంత్రివర్గం ఈ ప్రతిపాదన గురించి చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకునే సూచనలు కన్పిస్తున్నాయి.

మిల్లుకు చెరకును సప్లయి చేయనందుకుగాను చిత్తూరులో గత వెల రోజులుగా రైతులను అరెస్టు చేస్తున్నారు. పోలీసులు ఈ సందర్భంలో 68 మందిని కస్టడీలోకి తీసుకుని కేసులను బనాయించారు.

చెరకు సప్లయి విషయంలో మిల్లుకు రైతులకు మధ్య నైదాన్ని నివారించే ఉద్దేశంతోనే కేసులను ఉపసంహరించుకోవాలన్న ప్రతిపాదన వచ్చినట్టు తెలిసింది.

———:o:———

అమ్మాన్, ఏప్రిల్ 18 : ఇజ్రేలుతో జోర్డాన్ నేడు రెండుమార్లు సరిహద్దులవద్ద ఘర్షణపడటంతో మొత్తం 21 సార్లు ఫిబ్రవరి మాసం మొదలుగా—తంఘర్షణలు జరిగాయి.

కార్మికసంఘాలస్థానే కార్మిక మండలులు

హోథీ రాచన : "కార్మిక భాగస్వామ్యంపై ప్రభుత్వ సంస్థలు మార్గదర్శకం కావాలి"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 :

కార్మిక సంఘాలకు బదులు కార్మికులందరూ కలసి ఎన్నుకునే కార్మిక మండలులను ఏర్పాటు చేయాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె. ఎల్. హోథీ నేడు ఇక్కడి ఒక కొత్త సూచన చేశారు.

ప్రభుత్వరంగం సంస్థల అధికేతల సమావేశంలో శ్రీ హోథీ మాట్లాడుతూ, కార్మికుల విషయాలకు సంబంధించి సంప్రదింపులు, రాయబారాలు, బేరాలుచేయడం మున్నగు అధికారాల నన్నింటినీ నిర్దిష్టంగా కొన్నివందత్సరాల పాటు యీ మండలులకు యివ్వాలనికూడా అన్నారు.

ఈ ప్రతిపాదనకు కార్మిక సంఘాల ఆమోదాన్ని పొందవలసి ఉంటుందంటూ, యీ అంగీకారం లేకపోతే యిలాంటి పథకంతో ముందడుగు వేయడం కష్టమని శ్రీ హోథీ అన్నారు.

కార్మికుల విషయంలో ఎదుర్కొంటున్న చిక్కులను ప్రస్తావించి విభిన్నకార్మిక సంఘాల మధ్య విరోధము కార్మిక సంఘాలలో అంతకలహాలు ఉన్నాయనీ యీ జాడ్యం అన్ని రంగాలకూ వ్యాపించిందనీ, దీనిని తొలికనా పరిష్కరించే మార్గం లేదనీ అన్నారు.

పరిశ్రమల యజమానులు పరిష్కర్తలు కావాలనో ఏదో ఒక సంఘానికి గుర్తింపు యివ్వలేదంటూ, విభిన్న సంఘాల బలాబలాలను తేల్చుకోవడంకూడా కష్టంగానే ఉన్నదన్నారు. పరిశ్రమలలో కార్మిక సంఘాం గుర్తింపునకు సంబంధించి కార్మికసంఘాల వ్యవస్థ ఆమోదయోగ్యమైనదిగా ఒక విధానాన్ని దేనినీ మూలించలేక పోయిన్నారు.

గుర్తింపు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఒక స్వతంత్ర సంస్థను నెలకొల్పి వప్పటి, పోటీ సంఘాల బలాబలాలను తేల్చడానికి ఆమోదయోగ్యమైన ఒక విధానం ఉండాలన్నారు.

ప్రభుత్వరంగం సంస్థలు నిర్మాణదశనుదాటి ఉత్పత్తి దశను చేరినప్పుడు మిగులు కార్మికులు కూడా చేర్చుకునే సమస్యలను పథకానికి సంబంధించి ఆలోచనమావేశం చర్చిస్తుంది. ఈ సమావేశం పరిశీలించే ప్రధానాంశాలలో యిదొకటి.

ప్రభుత్వరంగం ప్రస్తుతపరిమాణము, భవిష్యత్తులో దీని అభివృద్ధిమూలాన్నే, యిలాంటి పథకం సమంజసమేనని శ్రీ హోథీ చెప్పారు.

కార్మిక రంగంలో ప్రభుత్వరంగం సంస్థల కృషిని ప్రస్తావించి, యీ విషయంలో యీ సంస్థలు ప్రయివేటు రంగంలోకన్నా మెరుగుగా లే వన్నారు.

పారిశ్రామిక సంబంధాల ప్రస్తుత పరిస్థితికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, గత రెండేళ్ళు కార్మిక అశాంతి తీవ్రంగా ఉన్నదనీ, అయితే యీ కాలంలో పనిదినాల నష్టానికి సంబంధించి ప్రభుత్వరంగం సంస్థలే మెరుగుగా ఉన్నాయన్నారు. అయితే కార్మికసంబంధాలను యిది వ్యతిరేకంగా ఆలోచించడమన్నారు. కార్మిక భాగస్వామ్యం ఏర్పాటులో ప్రభుత్వరంగం మార్గదర్శకం కావాలన్నారు. కార్మికులకు, వారుపనిచేసేసంస్థలకు మధ్య ఏకీభావాన్ని సృష్టించడంద్వారా యిది సాధ్యమనీ, కాని ప్రభుత్వరంగం సంస్థల అధినేతలు గత సమావేశంలో అంగీకరించిన సంయుక్త నిర్వహణ మండలులు ఈ విషయంలో అభివృద్ధిని సాధించలేక పోయాయన్నారు.

———:o:———

రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : ఏప్రిల్ 29న సమావేశం కావడానికి పిలుపు ఇవ్వబడిన రాజ్యసభ మే 10వ తేదీవరకు వదిసార్లు సమావేశమవుతుంది. ఇటీవల జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో కొత్తగా ఎన్నికయిన సభ్యులు ఈకాలంలో ప్రమాణస్వీకారం చేస్తారు.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(త్రివేణి) లిమిటెడ్
తిరుపతి.

బాటా కూలర్స్
వచ్చే మండు వేసంగికి
హాయి నిచ్చే జోళ్లు

మీ పాదాల ప్రత్యేక అవసరాలకు అట్టి, మెత్తగా, హాయిగా వల్లదనాన్నిచ్చే యీ బాటా కూలర్సును తొడిగి చూడండి. వేసవికి తగినవి. మంచి తమాషాగా వుంటాయి. మీ పాదాలకు గాలి తగుల్తూ ఎంతో నడుపాయంగా వుంటాయి. హాయిగా, ఆనందంగా నడవండి. రాబోయే వేసవికోసం తయారు చేసిన జోళ్ళలో ఇవి కొన్ని రకాలు. నాణ్యమైన వస్తువులతో తయారు చేసినవే. పాటలేని ఆడే పనితనం మీకు సరిగ్గా నరిపోయి దీర్ఘకాలం మన్నుతాయి. రండి. నేడే ఓ జత జోళ్లు కొనుక్కోండి. ఎండ, వేడి అనుకోకుండా యీ వేసవిని పూర్తిగా గడిపివేయండి.

Bata

సొగసైన స్టైలు

...తప్పకుండా

ELPAR®

ఎల్ పార్ బట్టలను ధరించి ఉండాలి!

(లేకపోతే అంత సొగసుగా కనపడలేరు...)

ఒయ్యారాలు ఒలుకుతూ ఉండంది.
అత్యంత ఆధునికమైన దుస్తులనే ధరించంది.
ఫ్యాషన్లలో ముందంజవేయండి!
కంటికి యింపైన రంగులు, చూడ ముచ్చటైన
డిజైనులుగల
ఎల్‌పార్ బట్టలనే ఎన్నుకోండి.
ఇవి ఆధునిక ఫ్యాషన్లకు సరిపోయే విశిష్టమైన
రీరలు, బ్లౌజ్, ఫ్రాక్, సల్‌వార్లు మొ॥
దుస్తులకు ఎంతో మనోహరమైన
బట్టలు. ఇదిగో ఎల్‌పార్...
సౌందర్యమునకు ఆధారమైనది!

ప్యారెగాన్

ఎల్‌పార్—క్రొత్త సింథెటిక్ టైలర్
యొక్క బట్టలు—
కుటుంబము అంతటికి

ప్యారెగాన్ ఇంక్స్‌టైల్ మిల్స్, బొంబాయి-18

everest/147/PTM ti

నీగ్రో నాయకుడు డా. మార్టిన్ లూథర్ కింగ్‌కు జోహార్లర్పించేందుకు వేలాదిమంది అమెరికన్‌లు న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్కులోకి చేరుకున్నారు. అధ్యక్షులు శ్రీ జాన్సన్ ఆదివారాన్ని జాతీయ సంతాపదినంగా ప్రకటించారు.

ఇజ్రేల్‌తో అమీతుమీ తేల్చే యుద్ధం

అరబ్ దేశాలకు నాసర్ హెచ్చరిక

కైరో, ఏప్రిల్ 19 : ఇజ్రేల్‌తో దీర్ఘ కాలంపాటే తీవ్రయుద్ధానికి, అమీతుమీ తేల్చి వేయగల యుద్ధానికి అరబ్ దేశాలు సర్వ సన్నద్ధంగా ఉండాలని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ హెచ్చరించారు.

డాఖ్లియా రాష్ట్ర రాజధాని అయిన మాట్‌సాలాలో ఒక పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ, ఇజ్రేల్‌తో రానున్న యుద్ధంలో 'అరబ్ దేశాలు గౌరవంగా బ్రతుకగలవో, లేక అనంతమైన బానిస బ్రతుకులో పడిపోతాయో తేలిపోతుందని నాసర్ స్పష్టం చేశారు.

ఈజిప్టు ఎన్నటికీ దాసోహం అనదు అని ఆయన ప్రకటించగానే హర్షధ్వానాలు మిన్ను ముట్టాయి.

అరబ్ రిపబ్లిక్‌లోని ఏకైక రాజకీయ పక్షమైన అరబ్ సోషలిస్టు యూనియన్ సభ్యులంతా—ప్రధాన కార్యదర్శి నుంచి — రాజీనామా చేశారని, మార్చి 30న తాను ప్రకటించిన కొత్త ప్రజాస్వామ్యం రాజకీయ ప్రణాళిక క్రింద జరిగే ఎన్నికలలో పోటీ చేసే నిమిత్తమే వారీవిధంగా రాజీనామాచేశారని నాసర్ వెల్లడించారు.

ఈ ప్రణాళిక క్రింద అరబ్ సోషలిస్టు యూనియన్ పూర్తిగా పునర్నిర్మించడం జరుగుతుంది. ఇందులో ప్రతి ఒక సభ్యుడు, కార్య నిర్వాహకుడు ఎన్నుకోవలసి ఉంటుంది. నామినేషన్లు అంటూ ఏమీ ఉండవు.

మే 2న జరిగే రిఫరెండం ఫలితాలు తెలియగానే ఆ రాజీనామాలను ఆమోదిస్తామని నాసర్ చెప్పారు.

మార్చి 30న తాను ప్రకటించిన ప్రణాళికకు అధిక సంఖ్యాకుల ఆమోదం పొందగానే 20 లేదా 40 మంది సభ్యులతో ఎన్నికల పర్యవేక్షణ సంఘాన్ని నియమిస్తామని చెప్పారు.

ఈ ఎన్నికల ఫలితంగా జూలై 23న జాతీయ కాంగ్రెస్‌ను 1000 మంది డెలిగేట్లను నామినేట్ జరుగుతుంది. ఈ జాతీయ కాంగ్రెస్ ఒక కేంద్ర సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది.

అరబ్ సోషలిస్టు యూనియన్ పునర్నిర్మాణ పర్యంతం ప్రస్తుతానికి తాను నిర్వహిస్తానని, ఇందులో స్వైచ్ఛానికి స్థానం ఉండదని నాసర్ చెప్పారు.

—:o:—

కైరో, ఏప్రిల్ 19: పశ్చిమాసియాలో శాంతి సాధనకృషి చేసిన సమితి ప్రత్యేకదూత గున్నార్‌జారింగ్ వచ్చేవారం ఉథాంట్‌ను కలసుకుని క్లిష్ట దశలో పడిన శాంతి కృషి గురించి వివరిస్తారని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

పూనాచా రాజీనామాకై లోక్‌సభలో పట్టుదల

రత్లాంగూడ్సు ప్రమాదంపై రైల్వేమంత్రి ప్రకటన సందర్భంగా సభ్యుల కేకలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:

నిన్న రత్లాం సమీపాన రెండు గూడ్సు బండ్లు ఢీకొనడంవల్ల తటస్థించిన ప్రమాదాన్ని గూర్చి ఒక ప్రకటన చేయడానికి రైల్వే మంత్రి శ్రీ సి. ఎం. పూనాచా ఈవేళ లోక్‌సభలో లేవగానే, ఆయన తమ పదవికి రాజీనామా చేయాలని కొందరు సభ్యులు కేకలు వేశారు.

(ఈ ప్రమాదంలో 12 మంది వ్యక్తులు చాలా పశువులు చనిపోవడం జరిగింది.)

సభాపతి నచ్చచెప్పే కూర్చోబెట్టే వరకు కొందరు ప్రతిపక్ష సభ్యులు రైల్వే మంత్రి రాజీనామా చేయాలని కొన్ని నిముషాలపాటు కేకలు వేస్తూనే ఉన్నారు.

దాదాపు నిత్యం ఎక్కడో ఒక చోట ప్రమాదం సంభవిస్తూనే ఉన్నదనీ, వాటిని నిరోధించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనీ వారు అన్నారు.

రైల్వేశాఖలో విడ్డైనా లోపం ఉంటే, ఈ పద్ధతి (కేకలువేయడం, మంత్రిని ప్రకటన చేయనివ్వక పోవడం) ద్వారా దానిని సరిదిద్దే వీలు ఉండదని సభాపతి వారికి నచ్చచెప్పారు.

శ్రీ పూనాచా "ప్రమాద సంతాపం"తో ప్రమాద వివరాలు తెల్పుతూ, ఆ దుర్ఘటన గూర్చి విచారణ జరిపేందుకు ఒక దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.

ఈ ప్రమాదంలో ఒక గూడ్సుబండి చివరి ఏడు వాగన్లలోని పశువులు మరణించాయి.

దుర్మరణంపాలైన వారి బంధువులకు, గాయపడిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు జరిగాయి.

జిప్టు విదేశాంగమంత్రి మ-స్కో పయనం

కైరో ఏప్రిల్ 19: పశ్చిమాసియా సమస్యపై సోవియెట్ నాయకులతో నిర్ణయాత్మకమైన సంభాషణలు జరిపేందుకు అక్కడ అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి మహమ్మద్ రియాద్ నిన్న ఇక్కడనుంచి మాస్కో వెళ్ళారు.

సమితి ప్రత్యేకదూత గున్నార్‌జారింగు కృషి విఫలమైనందున, ఇకపై ఎట్టిచర్యలు తీసుకోవాలన్న విషయమై చర్చించడానికి శ్రీ రియాద్ వెళ్ళారు. ఈయన సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికోతో, ఈ సమస్యను భద్రతాసంఘానికి తిరిగి పంపాలా లేక సర్వప్రతినిధిసభలో ప్రస్తావించాలా అన్న విషయమై చర్చిస్తారని తెలియవచ్చింది.



జాతీయాదాయం సాలీనా 6% పెంపుదల

చతుర్థ ప్రణాళిక లక్ష్యంగా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :

వచ్చే ఏప్రిల్‌నుంచి అమలులోనికివచ్చే నాలుగవ ప్రణాళికా కాలంలో మొత్తంమీద సాలీనా 5 నుంచి 6 శాతం వరకు జాతీయాదాయాన్ని పెంచాలని ప్రణాళికాసంఘం సూచించినట్లు నే డిక్కడ విశ్వసనీయంగా తెలిసింది.

ప్రణాళికా దృక్పథానికి సంబంధించిన పత్రాన్ని ప్రణాళికా సంఘం రూపొందించింది. దీనిలో పై విషయాన్ని పేర్కొన్నారు.

ప్రణాళికా పెట్టుబడి ఇంత ఉండాలని యీ పత్రంలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కాని వివిధరంగాలలో సాధించదలచిన జాతీయాదాయం పెంపుదల లక్ష్యాలను ప్రాతిపదికగా తీసుకుని ప్రణాళిక పెట్టుబడిని యిదివరకే ప్రణాళికా సంఘంలోని నిపుణులు రూపొందించారని విశ్వసించబడుతుంది.

గతవారంలో జరిగిన ప్రణాళికా సంఘం పరిశీలించినతర్వాత యీపత్రాన్ని తిరిగి రూపొందిస్తున్నారు. వచ్చేవారంలో దీని కేంద్రమంత్రి వర్గానికినివేదిస్తారు. మొదట ఈ పత్రంలో లేని కొన్ని రంగాల వివరాలను యిప్పుడు కొత్తగా చేర్చడమే ప్రధానమైన మార్పు నికూడా తెలుస్తోంది.

దీనిని కేంద్రమంత్రివర్గం పరిశీలించినఅనంతరం, మే 17, 18 తేదీలలో జరిగే జాతీయాభివృద్ధిమండలి దీనిని పరిశీలిస్తుంది. ప్రణాళికా పరిమాణాన్ని పేర్కొనడానికి యీ మండలి ఖచ్చితమైన సూచనలుచేసి, యీ లక్ష్యాల సాధనకు చేయవలసిన కృషిని వివరిస్తుంది. ప్రణాళికా వివరాలను తర్వాత ఖరారుచేస్తారు.

జాతీయాదాయాన్ని ఐదుశాతం రేటును పెంచడానికి సంవత్సరానికి రు 200 నంచి 250 కోట్ల వరకు అదనపు వనరులను చేకూర్చవలసి ఉంటుందని ఈ పత్రంలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. జాతీయాదాయాన్ని సాలీనా ఆరు శాతానికి పెంచాలని నిర్ణయించే పక్షంలో ఏటా మరో రు 50 కోట్లు అదనంగా వనరులను సేకరించ వలసి ఉంటుంది.

చతుర్థ ప్రణాళికలో వ్యవసాయరంగంలో సాలీనా ఐదుశాతం పెరుగుదలను సాధించడం సాధ్యమేనని ప్రణాళికావేత్తలు విశ్వసిస్తున్నారు. పారిశ్రామిక రంగంలో సాలీనా 8 నుంచి 10 శాతంవరకు పెంపుదల సాధ్యమని భావిస్తున్నారు.

ఇదివరకు దేశంపొందుతున్న సహాయంలో సగంమేరకు చతుర్థప్రణాళికలో విదేశ సహాయాన్ని కోరుతున్నారు. ఇందువల్ల అంతరంగికంగా వనరులను ఎక్కువగా చేకూర్చుకొనడానికి తీవ్రమైన కృషిచేయాలని యీ పత్రంలో పేర్కొనవచ్చు. సాలీనా యిప్పటి "8శాతం" పెరుగుదలను 12 శాతం కావాలని ప్రణాళికా సంఘం భావిస్తోంది.

ఈ కార్యక్రమము వ్యక్తుల నిజమైన ఆదాయం పెరుగుదలలో నాలుగవంతును పెరుగుచేసి, దానిని ఉల్పాకద కార్యక్రమాలకు వినియోగించేటట్లు చేస్తుందని భావిస్తున్నారు.

స్వావలంబనపై ఆధారపడి అభివృద్ధిని సాధించాలన్న దృక్పథానికి ప్రాధాన్యత యిస్తున్నారు. నాలుగవ ప్రణాళికను అమలుచేయడం ప్రారంభించిన మూడేళ్లలో పి. ఎల్. 480 క్రింద చేసికొనే ఆహార, వ్యవసాయ పరికరాల దిగుమతులు నన్నిటినీ నిలిపివేయాలని యీ పత్రం స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది. అత్యవసరం కాని వస్తువుల దిగుమతులు నన్నిటినీ నిలిపివేయాలని కూడా యీ పత్రం ద్వారా సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

ఎగుమతులను ఏడుశాతం పెంచాలనిలక్ష్యంగా పేర్కొన్నారు. దీర్ఘకాల వాణిజ్య ఒప్పందాలను చేసికోవాలనీ, విదేశసహకారాన్ని పరిమితం చేయాలనికూడా సూచించారు. దిగుమతి వస్తువులకు సంబంధించిన పరిశ్రమలలో విదేశ సహకారాన్ని' ఎంతమాత్రం తీసుకోరాదని నిర్దేశిస్తూ, ఈ సహకారాన్నిపరిమితంచేయడమేగాక యీ సహకారంతో అమలుచేసే ప్రతి పథకాన్ని కటిన నిబంధనలతో పరిశీలించాలని సూచించారు.

వ్యవసాయరంగంలో సుమారు ఐదుశాతం వంతున ఏటా పెంపుదలను సాధించవచ్చునని ప్రణాళికావేత్తలుభావిస్తున్నారు. ఆహారధాన్యాల ఉత్పత్తి, మంచి రాలుబడిగల రకాలను ఉపయోగించడం వల్ల సాధ్యపడిందనీ, అందువల్ల యీ కార్యక్రమాన్ని విస్తృతం చేయాలనీ, తీవ్ర వ్యవసాయ పథకాన్ని కూడా ఎక్కువగా అమలుచేయాలనీ ప్రణాళికావేత్తలు భావిస్తున్నారు.

సాగులో లేని భూములను అభివృద్ధి చేయాలనీ, సన్నకారు రైతులకు ప్రోత్సాహం యివ్వాలనీ, వ్యవసాయ కూలీలకు ప్రయోజనాలు చేకూర్చాలని యీ పత్రంలో పేర్కొన్నారు.

చిన్ననీటి వనరులవంటి పథకాల అమలుకు జిల్లావ్యవసాయ అభివృద్ధి పథకాలను రూపొందించాలని కోరారు.

గ్రామీణ పరిశ్రమల అభివృద్ధిని కూడా సూచించారు.

ఉత్పత్తిని లాభాలనుసాధించడానికి ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో రెంటిలోను సమర్థవంతమైన నిర్వహణ ప్రధానమని పేర్కొన్నారు.

ప్రణాళికా కాలంలో దేశాని కంతకూ ఒకే విద్యుత్‌గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణ విద్యుత్ పథకాలను తీవ్రంగా అమలు చేయాలని కోరారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor; S. Sambhu Prasad. Phone: Vijayawada 5667, 5226.